తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

గురువారం
21 ఆగస్టు 2025
పేజీలు : 10
Follow :

# శాంతియుతంగా పండగలు జరుపుకోవాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** శాంతియుత వాతావరణంలో పండగలను నిర్వహించు కోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి హాజరయ్యారు. కలెక్టర్, ఎస్పీతో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గాంగ్వర్, శ్రీను, ఆర్డీఓ రామచందర్ నాయక్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఎంతో వైభవోపేతంగా జరుగుతాయని, ప్రతి ఏటా మాదిరిగా ఈ సారి కూడా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆమె తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండగలు ఒకేసారి వచ్చాయని, ఆ రెండు ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. గణేష్ నిమజ్జన వేడుకల ఏర్పాట్లకి సంబంధించి నారాయణ పేట జిల్లా కేంద్రంతో పాటు, మక్తల్, కోస్గి, ఊట్కూర్‌లలో ఆర్డిఓ, డి.ఎస్.పి, ఆర్ అండ్ బి, వైద్య శాఖ, లైన్ డిపార్ట్ మెంట్ జిల్లా అధికారులు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేసి ప్రధాన సమస్యల పరిష్కారానికి నివేదిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన పట్ట ణాలతో పాటు మండల కేంద్రాలలో తహాసిల్దార్, ఎంపీడీవో, ఎస్‌హెచ్‌ఓలు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేయాలన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన శాంతి సమావేశం మాదిరి గానే మండల స్థాయిలో నిర్వహించి పండుగలు ప్రశాంతం గా జరిగేలా *మిగతా 10లో..*

# రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దే ఏడ్చిన ఎవసం బాగుపడదు

**సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీ మీద ఉన్న శ్రద్ధ,యూరియా మీద లేదు**

**రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నారు**

**స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కీ గుణపాఠం చెబుతారు**

**మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**నంగునూరు, ఆగస్టు 20 (జనం సాక్షి)**
రైతే ఏడ్చినా రాజ్యం ఎద్దే ఏడ్చిన ఎవసం బాగుపడదు సీఎం రేవంత్ రెడ్డికి అందాలపాడు పోయిన శ్రద్ధ రైతులకు యూరియా పంపిణీ పైన మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

సిద్దిపేట జిల్లా, నంగునూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని హరీష్ రావు ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియ కొరతతో రైతులు నానా అవస్తలు పడుతున్నారని, రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదన్నారు. రేవంత్ నోరు విప్పితే కేసీఆర్ తిట్టుడు తప్ప ఏం లేదు, వెంటనే రైతులకు యూరియా అందించాలని, లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అన్నారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, దువ్వల మల్లయ్య, లింగం గౌడ్, కోల రమేష్ గౌడ్, కిష్టారెడ్డి, మహేందర్ గౌడ్ మండల మహిళా అధ్యక్షురాలు పద్మ, మాజీ ప్రజా ప్రతినిధులు , యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జానంపేట బ్రిడ్జిని పరిశీలించిన చిన్నారెడ్డి

**ఉన్నత అధికారులతో మాట్లాడి బ్రిడ్జి పనులను పునర్ ప్రారంభించి అందుబాటులోకి తీస్తామని హామీ**



**శ్రీరంగాపూర్ ఆగస్టు 20 (జనం సాక్షి)**
శ్రీరంగాపురం మండలం జనంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు వివిధ ప్రమాదాలలో గాయపడిన నాయకులను పరామర్శిస్తూ సుడిగాలి పర్యటన చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గ్రామ రైతుల పిలుపుమేరకు జనంపేట బున్యదిపురం మధ్యలో ఉన్న వాగుపై బ్రిడ్జిని నిర్మిస్తున్న పనులను పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే పనులను పునర్ ప్రారంభిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. చాలా గ్రామాల ప్రజలకు నేషనల్ హైవే రోడ్డు ఈ మార్గంలో దగ్గరవుతుందని, పంట పొలాలకు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని చిన్నారెడ్డి ఆకాంక్షించారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, ఈశ్వరయ్య నాయుడు,జానంపేట మహేశ్వర్ రెడ్డి,కృపాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.



# యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

**- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సదాశివపేట ఆగస్ట్20(జనం సాక్షి)**
యువత వ్యాపార రంగాలను ఎంచుకొని ఆర్థికంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట మండల కేంద్రంలో నిర్వాహకులు వాదోని చంద్ర శేఖర్ నూతనంగా ఏర్పాటు చేసిన హలో మొబైల్స్‌ను బుధవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కలీం పటేల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌లు ఎర్రోళ్ల చిన్న, శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ఖమిల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలి

**- మంజీరా నీటి సరఫరాపై జగ్గారెడ్డి అధికారులతో సమీక్ష**

**- సంగారెడ్డి, రాజంపేట ఫిల్టర్ బెడ్‌ను తనిఖీ చేసిన జగ్గారెడ్డి**




**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 20 (జనం సాక్షి)**
సంగారెడ్డి ప్రజలకు స్వచ్ఛమైన మంజీరా నీళ్లను అందించాలని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మితిగా తనిఖీ చేశారు. బుధవారం అధికారులతో త్రాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజలకు తాగునీటిని మంజీర ద్వారా అందించేందుకు 2010లో మంజీరా వాటర్ స్కీమ్ ప్రారంభించినప్పుడు ఒకేసారి పది ట్యాంక్‌లు నిండేవని, గంటన్నర నీటి సరఫరా జరిగేదని ఇప్పుడు ఎందుకు అలా జరగడం లేదనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎలాగైతే నీటిని అందించారు. అదేవిధంగా ప్రజలకు త్రాగునీటినీ సంగారెడ్డి మున్సిపాలిటీలో అందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర విభజన తర్వాత ,కేసీఆర్ సీఎం అయిన తర్వాత మిషన్ భగీరథ కోసం సింగూర్ ప్రాజెక్ట్ వద్ద వంద కోట్లతో ఫిల్టర్ బెడ్ నిర్మించారు. పదేళ్ల పాటు ఒక కాంట్రాక్టర్ కు మెయింటేనెన్స్‌కు ఇచ్చారని, ఆ కాంట్రాక్టర్ సరిగా పట్టించుకోక పోవడంతో *మిగతా 10లో..*




# టిఎల్ఎంతో కూడిన విద్య అందించాలి : ఎంఈవో

**కృష్ణ, ఆగస్టు 20 (జనం సాక్షి):**
విద్యార్థులకు ఎల్ఎంతో కూడిన విద్య అందించాలని కృష్ణ మండల విద్యాధికారి నిజామొద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని యుపిఎస్ తంగడిగి, పిఎస్ కుసుమూర్తి పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ హాజరు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండాలని అన్నారు. విద్యార్థులకు టిఎల్ఎంతో కూడిన విద్యా బోధన చేయాలనీ మధ్యాహ్నం భోజనం సక్రమంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

# చీర్కపల్లి గ్రామ వాసికి భౌతిక శాస్త్రంలో డాక్టరేట్

**- ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులాపతి ప్రొఫెసర్ ఎం.కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ అందజేత**

**- హర్షం వ్యక్తం చేసిన చీర్కపల్లి గ్రామస్తులు**



**రేవల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి)**
ఏదుల మండలంలోని చీర్కపల్లి గ్రామానికి చెందిన తలారి అలివేలమ్మ, తలారి లక్ష్మయ్య ప్రథమ కుమారుడు అయిన తలారి కురుమూర్తి భౌతిక శాస్త్ర రంగంలో ఆచార్య ఎండి. షరీఫుద్దీన్ పర్యవేక్షణలో ఫిజికల్ అండ్ స్పెక్ట్రోస్కోపిక్ స్టడీస్ అఫ్ బిస్మత్ జింక్ లితియం బోరేట్ గ్లాస్సెస్ డోపేడ్ విత్ రేర్ ఎర్త్ (గడోలినియం - జీడీ3ం, టెర్బియం- టీబీ3ం) అయాన్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను వందేళ్ళ చరిత్ర గల ప్రతిష్టాత్మక ఉస్మానియ విశ్వ విద్యాలయం డాక్టరేట్ (డాక్టర్ అఫ్ ఫిలా సఫీ -పీ హెచ్ డీ) పట్టాను ప్రదానం చేసింది. ఈ డాక్టరేట్ పట్టా ను ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం లో ఇస్రో చైర్మన్ డా. వి. నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ ఉపాకులపతి ప్రొఫెసర్ ఎమ్. కుమార్ చేతుల మీదుగా పీహెచ్డీ కాన్వకేషన్‌ను అందుకు న్నారు. డా. తలారి కురుమూర్తి ప్రాథమిక విద్యాభ్యాసం చీర్కపల్లి గ్రామంలో, ఉన్నత విద్యాభ్యాసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నారం గ్రామంలో విద్యనభ్యసించారు. విద్య ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మరియు డిగ్రీ విద్య ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వనపర్తి నందు అభ్యసించారు. బి.ఎడ్ విద్యను అమృత అక్షిత కాలేజ్ అఫ్ టీచర్ ఎడ్యుకేషన్ మెట్టుపల్లి వనపర్తిలో అభ్యసించారు. పీజీ విద్యను ప్రభుత్వ పి.జి కళాశాల వనపర్తిలో పూర్తి చేసి, పాలమూరు యూనివర్సిటీ నుండి పి.జి. పట్టా పొందారు. ఆ తర్వాత ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భౌతిశాస్త్ర రంగంలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, తన స్వగ్రామైన చీర్కపల్లి గ్రామ ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తలారి కురుమూర్తి మాట్లాడుతూ తన పరిశోధన సాఫల్యం పట్ల చాలా సంతోషంగా ఉన్నానని, ఇది విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లడానికి ప్రోత్సాహకరంగా నిలుస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.

# భారీ వర్షాలకు కూలిన ఇండ్లు

**రేవల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి)**
ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు ఏదుల మండలంలోని చీర్కపల్లి గ్రామానికి చెందిన గడ్డికోపుల రాములమ్మ భర్త వెంకటయ్య, బీసీ, తలారి శేషమ్మ భర్త కాశన్న, ఎస్సీ మాల, వారి ఇండ్లు కూలిపోయాయి. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.డి జఫ్ఫార్ ఇంటి యజమానులను సందర్శిం చి కష్ట సుఖాల గురించి మాట్లాడి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు కూలిన ఇండ్ల బాధితు లకు తక్షణమే ప్రభుత్వం 50 కేజీల బియ్యం, నిత్యవసర



సరుకులు ఇచ్చి పునరావసం కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వం వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జబ్బార్, సిపిఎం నాయకులు గడ్డికోపుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చర్యలు

**- జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు**

**ఊర్కొండ ఆగస్టు 20, (జనం సాక్షి)**
రైతులకు అవసరమైన యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు అన్నారు. ఊర్కొండ మండలంలోని బుధవారం రైతు కేంద్రం,పలు ఫెర్టిలైజర్ షాపులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచామని, ఎవరైనా డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే తమకు సమాచారం అందిం చాలని, వారిపై కఠిన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. డీలర్లు విధిగా స్టాక్ బోర్డులను అప్డేట్ చేయాలని ఆదేశాలు ఇచ్చామని, అప్డేట్ చేయక పోతే తమ దృష్టికి తేవాలన్నారు. రైతులు వారి అవసరం మేరకు ఎరువులు తీసుకోవాలని, పంట మొత్తానికి అవసరమైన ఫెర్టిలైజర్స్ ఒకేసారి తీసుకుంటే ఇబ్బందులు తొలగుతాయన్నారు. యూ రియా అవసరంకు మించి వాడడం వల్ల చీడ పీడలు పెరిగే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. నానో యూరియాను వినియోగించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని సాధారణ యూరియాతో పోలిస్తే నత్రజని వినియోగ సామర్థ్యం నానో యూరియాలో ఎక్కువగా ఉంటుం దని, ఈ నానో యూరియాను ఇతర పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవడం వల్ల రైతులకు శ్రమ, డబ్బు ఆదా అవుతుందని, రెండవ, మూడో దఫాలు వాడే సాంప్రదాయ యూరియా బదులు నానో యూరియాను వాడాలని రైతులకు సూచించారు. మండలంలోని గత ఏడాది వానకాలంలో 151 ఎంటి యూరియా సరఫరా చేయగా,ఈ ఏడాది వానకాలంలో 427 ఎంటి యూరియా సరఫరా చేయడం జరిగిందని, ఇక ముందు కూడా రైతుల అవసరాలను తీర్చడానికి వ్యవసాయ శాఖ సిద్దంగా ఉందని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిని దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన ఎంపీడీఓ

**నర్వ ఆగస్టు 20 (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణకు 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలో కలెక్టర్, సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ కార్యదర్శి ప్రశంస పత్రాన్ని అందుకున్న సందర్భంగా బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యా లయం నర్వలోని ఎంపీడీవో శ్రీనివాస్.గ్రామ కార్యదర్శి కృష్ణని శాలువాతో సన్మానించారు. కష్టపడి పనిచేసేవారికి ఎల్లప్పుడు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. మనకున్న పనిని విధులను ఎల్లవేళలా సక్రమంగా నిర్వర్తించాలని కార్యదర్శులకు సూచించారు. ఎంపీవో రాఘవేందర్ మండల అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ పిఎస్‌లో జిల్లా ఎస్పీ తనిఖీ




**బాధితుల పట్ల గౌరవంగావ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి**

**పోలీస్టేషన్ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రూమ్స్ ను పరిశీలించారు**

**బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి**

**రికార్డులను ఎప్పటికప్పుడునవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలి**

**శ్రీరంగాపూర్ ఆగస్టు 20 (జనం సాక్షి)**
నేరాల అదుపులకు పటిష్టమైనచర్యలు చేపడు తూ గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పరిధిలోని శ్రీరంగాపూర్ పోలీస్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్సును, పరిసరాలను తనిఖీ చేసి పోలీ స్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారేక్, టెక్ని కల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వార్డుకు పోలీసు అధికారిని కేటా యించి విపిఓ విధానాన్ని పక్కాగా అమలు చేస్తూ. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రోజు గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలి ముఖ్యంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా గస్తీ నిర్వహించాల న్నారు. పోలీస్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. శ్రీరంగాపూర్ మండలంలో గంజాయి, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకు ండా పర్యవేక్షించాలి అన్నారు. రాత్రి సమ యాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలి ంగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటే శ్వర రావు, కొత్తకోట ఇన్చార్జి సీఐ, నరేష్, శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి , పెబ్బేరు రెండవ ఎస్సై, దివ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## అందజేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట ఆగస్ట్20(జనం సాక్షి)**
పట్టణ,మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 5 లక్షల 79 వేల రూపాయల చెక్కులను బుధవారం సదాశివపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి, ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం అందేలా తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఆపదలో ఉన్నా వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిది ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ ను చదివినియోగం చేసుకోవాలని అన్నారు.

అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేస్తున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తూ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బాధితులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గోల ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిలిగుండ్ల వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుమిత్రా సుధీర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ,మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, మానయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుధాకర్, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు కళిం పటేల్,నాయకులు మోబిన్, ఖమిల్, ఖాజా, నరేష్ గౌడ్,నిజాముద్దీన్,నాగేష్,రాధ కృష్ణ, నసీర్ , గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,నర్సింలు, శ్రీశైలం, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, దేశం కోసం ప్రాణాలు విడిచిన మహనీయుడు రాజీవ్ గాంధీ

- నీలం మధు ముదిరాజ్

- చిట్కుల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**పటాన్చెరు, ఆగస్టు 20 (జనంసాక్షి)**
భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించి కొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టి కమ్యూనికేషన్ రంగంలో నూతన సంస్కరణలు తెచ్చిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీకి దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశంలో కంప్యూటర్ విప్లవానికి బీజంపోసింది రాజీవ్ గాంధీ అని అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడుతూ కంప్యూటర్ యుగానికి పెద్దపీట వేసి భారీ సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి కోసం వివిధ రంగాలలోనీ టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై ట్యాక్స్‌లు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందని వివరించారు.

# నేడు మునిపల్లి మండలంలో మంత్రి దామోదర్ పర్యటన

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన, భూమి పూజలు**

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**

**సంగారెడ్డి, ఆగస్టు 20 (జనం సాక్షి)**



సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్, రాయకోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన మునిపల్లిలో వారు మాట్లాడుతూ ఈనెల 21 గురువారం ఉ:10:గంటలకు బుధేరా ఉమెన్స్ డిగ్రీ కళాశాలను పరిశీలించి ఆ తర్వాత ఖమ్మంపల్లి రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. అక్కడి నుంచి మునిపల్లి మోడల్ స్కూల్ కి వెళ్లి వివిధ కార్యక్రమాలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. తదుపరి మునిపల్లి నుండి చందాపూర్ రోడ్ కు శంకుస్థాపన చేసి అల్లాపూర్ నుండి తక్కడపల్లి వరకు వేయనున్న బి టి రోడ్ కు భూమి పూజ చేసి తాటిపల్లి కస్తూర్బా పాఠశాలలో వివిధ పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. అలాగే తాటిపల్లి నుండి మక్తక్యాసరం రోడ్ , గార్లపల్లి బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని వారు తెలిపారు. మంత్రి కార్యక్రమానికి మునిపల్లి మండలం లోనీ అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బిసి సెల్ అధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు, సంఘాల నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిల్లోడి సతీష్ కుమార్, మంతూర్ సుధాకర్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయ అధికారి నిర్లక్ష్యం కారణంగానే యూరియా రావడం లేదు

**రంగంపేటలో ఏఈఓను నిలదీసిన రైతులు**

**వారం రోజులకు మండలానికి ఒక్క లారీ యూరియానే సరఫరా చేస్తారా అంటూ రైతుల ఆగ్రహం**

**కొల్చారం ఆగస్టు 20 (జనంసాక్షి)**



కొల్చారం మండల వ్యవసాయ అధికారి నిర్లక్ష్యం మూలంగా మండలానికి సరఫరా జరగాల్సిన యూరియా ఇతర మండలాలకు తరలి వెళ్తుంది అని కొల్చారం మండలం రైతులు బుధవారం రంగంపేట సహకార సంఘం వద్ద ఏఈఓ రాజశేఖర్ గౌడ్ ను నిలదీశారు. గత వారం రోజులుగా మండలంలో ఎక్కడ కూడా యూరియా సరఫరా జరగలేదని బుధవారం ఒక్క లారీ యూరియా రంగంపేట సహకార సంఘానికి వచ్చింది అని ఈ యూరియాను ఎనిమిది గ్రామాల రైతులకు ఏ విధంగా సరిపోతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనంతటికీ మండల వ్యవసాయ అధికారి ఉన్నతాధికారులకు యూరియా డిమాండ్ విషయాన్ని తెలుపకపోవడం కారణమని రైతులు వాగ్వాదానికి దిగారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొల్చారం మండల వ్యవసాయ అధికారి పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. గత వారం రోజుల నుండి కొల్చారం మండలంలో ఏ సహకార సంఘానికి ప్రైవేటు దుకాణాలకు యూరియా సరఫరా కాలేదు. బుధవారం రంగంపేట సహకార సంఘం ఒక లారీ యూరియా వస్తుందనడంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు తెల్లవారుజాము న సహకార సంఘానికి చేరుకున్నారు. దీంతో సహకార సంఘం వద్ద రైతుల పెద్ద ఎత్తున యూరియా కోసం బారులు తీరారు. ఒక ఆధార్ కార్డుకు రెండు బస్తాల యూరియా చొప్పున రైతులకు యూరియా పంపిణీ చేసినప్పటికీ కొంతమంది రైతులకు మాత్రమే యూరియా దొరికింది. దీంతో చాలామంది రైతులకు యూరియా దొరకలేదు. కొల్చారం మండల వ్యవసాయ అధికారి నిర్లక్ష్యం మూలంగానే మండలంలో యూరియా సరఫరా డిమాండ్ మేరకు జరగడం లేదని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. రంగంపేట ఏఈఓ రాజశేఖర్ తో రైతుల గొడవ పడ్డారు.కొల్చారం మండలంలో జిల్లాలోని అత్యధిక విస్తీర్ణంలో వరి , పత్తి పంటలు సాగు చేస్తారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు భూగర్భ జలాలు పెరగడంతో వరి పంటకు పత్తి పంటకు యూరియా మందు వేసే సమయం దాటిపోతుంది వెంటనే యూరియా సరఫరా అయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# యూరియా బ్లాక్ చేసిన ఫెర్టిలైజర్ షాపు యజమానుల లైసెన్స్ రద్దు చేయాలి

**ప్రభుత్వం రైతులకు యూరియా సకాలంలో అందించాలి**

**సకాలంలో యూరియా అందని రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

**కొమురవెల్లి ఆగస్టు 20 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లాలో రైతులకు యూరియా ఇవ్వకుండా బ్లాకులో అమ్ముతున్న షాపు యజమానుల లైసెన్సులు రద్దు చేయాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. కొమురవెల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం బద్దిపడగా కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సరిపోను అందించడంలో వివక్ష చూపుతున్నారని రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రైతుల్ని వ్యవసాయం పట్ల విరక్తి వచ్చేలాగా చేస్తూ వ్యవసాయ రంగంలో కూడా కార్పోరేటికరణ కోసం ప్రయత్నం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రంలోని రైతాంగం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద కేంద్రం రాష్ట్రం మీద ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకోవడం మానుకొని కేంద్రం పైన ఒత్తిడి తీసుకువచ్చి యూరియాను జిల్లాలోని లైసెన్స్ పొందిన అన్ని ఫెర్టిలైజర్ షాపులలో అందుబాటులో ఉంచి రైతులకు అందించాలని ఆయన అన్నారు రికార్డులలో యూరియా సరిపోను ఉన్నదని ప్రభుత్వ అధికారులు చెప్తున్నారు కానీ రైతులకు అందించడంలో పూర్తిగా విఫలమైనారని ఆయన అన్నారు. యూరియా సకాలంలో అందకుండా పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. షాప్ యజమానులు రైతులకు యూరియాతోపాటు రైతులకు అవసరము లేని వాటిని లింకు పెట్టి ఇవ్వడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి పార్టీ మండల కార్యదర్శి తాడూరు రవీందర్, మండల నాయకులు తేలు ఇస్తారు తాడూరు మల్లేశం బక్కెల్లి బాలకిషన్ బోడిగం రాంరెడ్డి కర్రల ఎల్లయ్య మలకని కనకయ్య బోయిని మల్లేశం ఎండి గోరిమియా తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహభరితంగా సాగిన టీఎల్ఎం మేళా

**వనపర్తి,ఆగష్టు20 (జనంసాక్షి):**
వనపర్తి జిల్లా పరిధిలోని మదనాపురం మండల కేంద్రంలో పాఠశాలల ఉపాధ్యాయులు బుధవారం నిర్వహించిన టీఎల్ఎం మేళా ఉత్సాహభరితంగా సాగింది. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రూపొందించిన పాఠ్యాంశాల టీచింగు లెర్నింగు మెటీరియల్స్ చూపరులను అబ్బుర పరిచాయి. తాము ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ యొక్క ప్రయోజనాలు, వాటిని నిర్వహించే తీరును కళ్ళకుగట్టినట్లు వివరించారు. మేళాను ప్రారంభించిన మండల విద్యాధికారి షేక్ ఫరూక్ హుసేన్ మాట్లాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో దాగివున్న ప్రతిభా పాటవాలు వెలికితీయడానికే ప్రభుత్వము మండల స్థాయిలో మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. పాఠశాల స్థాయిలో అమలు పరిస్తే అద్భుతమైన ఫలితాలు విద్యార్థుల నుంచి రాబట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తెలుగు, ఇంగ్లీష్ పరిసరాల విజ్ఞానము గణితము పాఠ్యపుస్తకాల నుంచి అబ్బురపరిచే మోడల్స్‌ను తయారు చేసుకొని రావడము హర్షదాయకమన్నారు. పోటీలో పాలుపంచుకున్న వారికి సాయంకాలము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు మద్దిలేటి గారి ఆధ్వర్యంలో విజేతల కు మెమొంటోలతో సత్కరించారనీ ఆయన తెలిపారు. మేళా శిబిరాన్ని కొత్త కోట మండల విద్యాధికారి కృష్ణయ్య, పీఆర్ టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సూరచంద్రశేఖర్ సందర్శించి ఉపాధ్యాయుల్లో మనోధైర్యాన్ని నింపారు. గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, లక్ష్మీనారాయణ గుప్తా, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు , ప్రేమలత, మహాదేవ గౌడ్, రవికుమార్, లక్ష్మయ్యతో పాటు మండల ఉపాధ్యాయ సంఘాల ప్రధాన బాధ్యులు శ్రీవెంకటేశ్వర నాయక్, ఆంజనేయులు, లక్ష్మీ నారాయణ రెడ్డి, కిరణ్ శ్రీ, ఆనంద్, శ్రీ ఇషాక్ పాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వయోజనులను అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ లక్ష్యం

**- ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి**

**నంగునూరు, ఆగస్టు 20 (జనం సాక్షి)**
వయోజనులందరినీ అక్షరాస్యులుగా మార్చి సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశమని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం ఉల్లాస్ మండల స్థాయి ఉపాధ్యాయులు, వీవోఏ సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వహించారు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామ స్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ దేశి రెడ్డి మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 16.68 కోట్ల మంది మహిళలు,9.08 కోట్ల మంది పురుషులు కలిసి మొత్తం 25.76 కోట్ల మంది వయోజనులు నిరక్షరాస్యులుగా ఉన్నారని తెలిపారు. 2009-10 నుంచి 2017-18 వరకు సాక్షర భారత్ కార్యక్రమం కింద వీరిలో 7.64 కోట్ల మంది అక్షరాస్యులుగా మారారని చెప్పారు. ఇంకా 18.12 కోట్ల మంది నిరక్షరాస్యులుగా మిగిలి పోయారని తెలిపారు. వీరిని అక్షరాస్యులుగా మార్చి సంపూర్ణ అక్షరా సాధించడమే లక్ష్యంగా ఉల్లాస్ పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ నిరక్షరాస్యత దేశాభివృద్ధికి ఆటంకంగా మారిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఆర్పీలు వై.రాంగోపాల్ రెడ్డి, బాలమల్లు ఉల్లాస్ కార్యక్రమంపై ఉపాధ్యాయులు, విఓఏ లకు శిక్షణ ఇచ్చారు. సీఆర్పీ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.





## అత్యవసర పరిస్థుతులలో సిపిర్ చేయడం తప్పనిసరి

**- హార్ట్ ఎటాక్ ఎలా కాపాడాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన**
**- డాక్టర్ రాజేష్ చవాన్**




**సంగారెడ్డి, ఆగస్టు 20 (జనం సాక్షి)**
హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ ద్వారా మనిషిని ఎలా కాపాడాలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని సంగారెడ్డి హెూప్ న్యూరో ఆస్పత్రి డాక్టర్ రాజేష్ జవాన్ తెలిపారు. బుధవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు హెూప్ న్యూరో మరియు కార్డియాక్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డా. రాజేష్ చౌహాన్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితులలో సిపిఆర్ ఎలా చేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చినవారిని ఎలా కాపాడాలే అంశంపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సుమారు లక్ష మందికి సిపిఆర్ చేయడం వలన కలిగే లాభాలను వివరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుకారం, బూత్కూర్ తలారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యే లక్ష్యం

**- కల్వరి మినిస్ట్రీ సంస్థ అధ్యక్షుడు అబ్రహం**




**మానవపాడు ఆగస్టు 20 (జనం సాక్షి)**
నాణ్యమైన విద్యే లక్ష్యంగా పని చేస్తున్నామని కల్వరి మినిస్ట్రీ సంస్థ అధ్యక్షుడు అబ్రహం అన్నారు. బుధవారం నాడు మానవపాడు మండల కేంద్రంలో ఉచిత నిర్బంధ విద్యకు బాలల హక్కు చట్టం 2009 అవగాహన కార్యక్రమంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కల్వరి మినిస్ట్రీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రామమూర్తి, రిసోర్స్ పర్సన్ ఏవి రమణయ్య, ఫిజికల్ డైరెక్టర్ సింధుజ, రాజేశ్వరి, కల్వరి మినిస్ట్రీ ఎన్జీవో ప్రెసిడెంట్ వియస్ అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.



## 4వ మహాసభలను జయప్రదం చేయండి

**- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్**

**జడ్చర్ల, ఆగస్టు 20 (జనం సాక్షి):**
తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జడ్చర్ల పట్టణ కమిటీ 4వ మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ కార్మికుల హాజరు పాయింట్ల దగ్గర కార్మికులను ఉద్దేశించి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడారు. రాష్ట్ర కమిటీ సూచన మేరకు పట్టణ కమిటీ 4వ మహాసభలను ఈనెల 22వ తేదీన శుక్రవారం పట్టణంలోని కంచె లింగం ఫంక్షన్ హాల్‌లో జరుపుకొని, కొత్త కమిటీలు వేయాలని అందుకు మున్సిపల్ కార్మికులు అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు రాష్ట్ర నాయకులు హాజరవుతారని అన్నారు. పట్టణ కమిటీ అధ్యక్షులు మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, విద్యాసాగర్ రమేష్, యాదమ్మ, వెంకటమ్మ, అరుణ్ కుమార్, అలివేలు, అంజమ్మ, శివలీల, స్వరూప, వెంకటయ్య, శంకర్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు పోరాటం ఆగదు : పిఆర్టియు

**మెదక్, ఆగష్టు 20 (జనం సాక్షి):**
హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు కోసం నిర్వహించే మహాధర్నా విజయవంతం చేయాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, నందవరం రఘుబాబు పిలుపునిచ్చారు. పిఆర్‌టియు ఆధ్వర్యంలో జిల్లాలోని హవేళీఘన్పూర్ మండల పరిధిలోని రెండవ రోజు జక్కన్నపేట్ , బూరుగుపల్లి , కూచన్ పల్లి లో వివిధ పాఠశాలలో బుధవారం మహాధర్నా గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు సెప్టెంబర్ ఒకటవ తేదీన పెన్షన్ విద్రోహ దినముగా భావిస్తూ అదే రోజు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉద్యోగ ఉపాధ్యాయులతో కలిసి మహా ధర్నా కార్యక్రమం ఉంటుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ




ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మరియు జేఏసీ నాయకులు హాజరవుతున్నట్టు వారు చెప్పారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్లో జరగబోయే మహాధర్నాకు ప్రతి ఒక్కరూ ఉద్యమ స్ఫూర్తి తో హాజరై ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వానించారు. జిల్లా లోని సీపీఎస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు వారికి సంఘీభావంగా, మద్దతుగా ఓపిఎస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ హాజరై మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా బాధ్యులు, నందవరం రఘుబాబు, టి. శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, స్రవంతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలికేకలు లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి
- రాజాపూర్ మండలానికి 433 కొత్త రేషన్ కార్డులు,1667 పాత కార్డులకు ఆడిషన్స్ పూర్తి
- రూ. 30 లక్షలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన







**రాజాపూర్, ఆగస్ట్ 20 (జనంసాక్షి) :** రాష్ట్రంలోనీ పేదల ఇళ్లల్లో ఆకలికేకలు లేకుండా చూడటమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి వెల్లడించారు. బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలోని జెకె ప్యాలెస్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డు పంపిణీ, కాళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,మండల కేంద్రంలో రూ. 30 లక్షలతో వేస్తున్న సిసి రోడ్డు మరియు అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రభుత్వానికి పేదల సంక్షేమమే ప్రథమ కర్తవ్యంమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, ఇది ప్రతి పేద కుటుంబానికి భరోసా అని ప్రస్తావించారు. భవిష్యత్తుకు ఆర్థిక బలంతో పాటు, పేదల ఆకలి తీర్చడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో ఈ ప్రక్రియ కీలకమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాజాపూర్ మండలానికి 433 కొత్త రేషన్ కార్డులు,1667 పాత కార్డులకు ఆడిషన్స్ పూర్తయ్యాయని తెలిపారు. గతంలో అర్హులు ఎన్నో ఏళ్లు రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయని గుర్తు చేశారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. మా పాలనలో ఎవరు ఆకలితో ఉండరని,ప్రతి అర్హుడికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో పదిసంవత్సరాలు ప్రజలు రేషన్ కార్డుల కోసం ఎంతో నీరిక్షణ చేశారు. కానీ వాల్లు తమ భూములదందా మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలు తీర్చడంలో లేకుండా పోయిందని, పేదల భూములను ఎలా అమ్మేలా చేయాలి,లేదంటే ఎలా కబ్జా చేయాలనే ఆలోచనలు తప్పా ప్రజల భూములకు రక్షణ కల్పించాలనే ఆలోచనే లేదని, కొందరు ఎస్సీ, ఎస్టీ , భూములను కబ్జా చేశారని, అవన్నీ తిరిగి ఎస్సీ, ఎస్టీ, లకు ఇప్పిస్తామని తెలిపారు. కొందరు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించాడు. అనంతరం మల్లేపల్లి, కుచ్చుర్ కల్, తిరుమలాపూర్ గ్రామాల్లో సీసీరోడ్లకు, అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ నర్సింహా రెడ్డి, తహసీల్దార్ రాధాకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ నాయక్, నరహరి, రమేష్, రమణ,విక్రమ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, యాదయ్య, రమేష్ రెడ్డి, మోటే సత్యం, ఎంపీఓ వెంకట్రాములు, నాయాబ్ తహసీల్దార్, ఆర్ఐ, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# తీరుమారని ప్రైవేట్ స్కూల్ యజమానులు

- గాలిలో కలుస్తున్న విద్యార్థుల ప్రాణాలు
- శాంతినగర్ సరస్వతి ప్రవేట్ స్కూల్ గుర్తింపును తక్షణమే రద్దు చేయాలి
- విద్యార్థి సంఘాల డిమాండ్



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 20 (జనం సాక్షి)** ప్రవేట్ స్కూల్ యజమాన్యం తీరు మారడం లేదని, విద్యార్థుల బాటసారుల ప్రాణాలు గాలిలో వదులుతున్న నిమ్మకు నీరు ఎక్కినట్లు వ్యవహరిస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు బస్సుల యజమానులపై క్రిమినల్ కేసులతో పాటు వారి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాలోని వడ్డేపల్లి మండల కేంద్రమైన శాంతినగర్‌కు చెందిన సరస్వతి ప్రవేట్ స్కూల్ బస్సు విద్యార్థి పైన ఎక్కించడం వల్ల మరణించిన విద్యార్థి రేవంత్ భౌతిక కాయనికి గురువారము వారి గ్రామం శేనగపల్లి గ్రామానికి వెళ్లి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగిందనీ ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో శ్రీనివాస డిగ్రీ కాలేజీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రైవేటు యజమాన్యాలు విచ్చలవిడిగా బస్సులను రోడ్లపై తిప్పుతూ విద్యార్థి ప్రాణాలతో చెలగాట మాడుతూ ప్రాణాలను గాల్లో కలిపేస్తున్నారనీ, బస్సులకు క్లీనర్లు లేకుండా ఎమర్జెన్సీ విండో లేకుండా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లేకుండా ఫైర్ సేపు లేకుండా రోడ్ల పైన తిప్పుతున్నారనీ, క్లినర్ లేకుండా బస్సును తిప్పడం వలనే రేవంత్ అనే విద్యార్థి ప్రాణం గాల్లో కలిసిపోయిందనీ, మొన్న ఐజ లయోలా స్కూల్ బస్సు ఘటన మరొక ముందే నెల కాకముందే శాంతినగర్ లోని సరస్వతి స్కూల్ బస్సు ఒక చిన్నారి ప్రాణాన్ని చిదిమేసిందనీ, నడిగడ్డలో ప్రైవేటు స్కూల యజమా న్యాలు పిల్లల ప్రాణా లతో చెలగాటమాడుతూ విద్యను వ్యాపారంగా మార్చుకొని కేవలం వ్యాపారం కోసమే స్కూలు నిర్వహించడం దురదృష్టకరం అని, కేవలం నాసిరకమైన విద్యను మాత్రమే అందిస్తున్నారు తప్ప, క్వాలిటీ ఎడ్యుకేషన్ లేదనీ,నడిగడ్డలో ఇంత జరుగుతున్న కూడా డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్లు ఈ ప్రైవేట్ స్కూల్లో బస్సుల పైన కఠినమైన చర్యలు తీసుకోకపోవడం చాలా దురుదుష్టకరం అని,ఫీజు లేమో వేల రూపాయలలో వసూలు చేస్తూ, సౌకర్యాలు కల్పించకుండా, కనీసం టాయిలెట్స్ లేకుండా బాత్రూమ్స్ లేకుండా నిర్వహిస్తున్నారనీ, అదేవిధంగా బస్సులలో సీట్ల పరిమితి కన్నా ఎక్కువ మందిని గొర్రెల మందలాగా తరలిస్తు న్నారు అయినా డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్లు నిమ్మక నిరీతినట్లు వ్యవహరించడం దుర్మార్గం,ఫేక్ సర్టిఫికెట్లతో ఫేక్ ఇన్సూరెన్స్‌తో బస్సులు రోడ్లపై నడుస్తుంటే చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతమో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్లు చెప్పాలని డిమాండ్ చేశారు.తక్షణమే జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేస్తున్నాం ఈ ప్రైవేట్ స్కూలు వ్యవహరిస్తున్న తీరు పైన కఠినమైన చర్యలు తీసుకొని ఏ స్కూల్ బస్సు అయితే ప్రాణాలను తీసిందో ఆ స్కూల్ యొక్క గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హాలీం పాషా,యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామనపల్లి రంగస్వామి, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,ఎమ్మెస్ఎఫ్ కోళ్ల మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## అపిరెడ్డి పల్లి పోలీస్ శ్రీధర్‌కు ఉస్మానియా పిహెచ్‌డి ప్రదానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోలీస్ శ్రీధర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆగ్లంలో పీహెచ్‌డీ డిగ్రీ పొందాడు. ఆయన పరిశోధన రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలోని గురుకుల పాఠశాలలలో ఇంగ్లిష్ నేర్చుకోవడంపై డిజిటల్ సాధనాల ప్రభావం అనే అంశంపై చేసిన పరిశోధనకు గానూ శ్రీధర్ కు డాక్టరేట్ లభించింది.. శ్రీధర్ ప్రాథమిక విద్యను తన సొంత గ్రామం అపిరెడ్డి పల్లిలో పూర్తి చేసి,తరువాత పాలమూరు విశ్వవిద్యాల యంలో ఆచార్య గూడూరు మనోజ, డాక్టర్ వంగీపురం శ్రీనాథాచారి పర్యవేక్షణలో ఆంగ్ల సాహిత్యంలో పీజీ పూర్తి చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్ల భాషా శాస్త్రం-ఈ ఎల్ టీ లో డాక్టరేట్ డిగ్రీ సాధించాడు. ఉస్మానియా విశ్వవిద్యా లయంలోని ఆంగ్ల విభాగానికి చెందిన ప్రొఫెసర్ జె. సావిత్రి అయన పరిశోధనకు గైడ్‌గా వ్యవహరించారు. డిజిటల్ సాధనాల వాడకం విద్యార్థుల ఇంగ్లిష్ నైపుణ్యాలను ఎంత వరకు ప్రభావితం చేస్తుందనే అంశాన్ని వివరంగా విశ్లేషిస్తూ శ్రీధర్ పరిశోధన చేశాడు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఈ విజయానికి కారణమైన నా తల్లిదండ్రులు, గురువులు, స్నేహితులు అందరికీ నాహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారు ఇచ్చిన ప్రోత్సాహం,మద్దతు లేకపోతే ఈ స్థాయికి చేరుకో లేక పోయేవాడిని" అని చెప్పారు. తెలంగాణ గురుకు ల మైనారిటీ పాఠశాలలో 2019 లో ఉద్యోగం పొంది ప్రస్తుతం పి.జి.టి ఆంగ్ల ఉపాధ్యాయునిగా మహబూ బ్ నగర్ బాలుర-1 పాఠశాలలో పనిచేస్తున్నారు. తమ గ్రామ విద్యార్థికి పిహెచ్‌డి పట్టా రావడం పట్ల అపి రెడ్డిపల్లి గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- కమిషనర్‌కు మాజీ కౌన్సిలర్ కాకర్ల వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట పట్టణంలోని మూడో వార్డులని శ్రీనగర్ కాలనీ, సింగర్ బేస్, శాంతినగర్ వీధిలలో నెల కొన్న ప్రజా సమస్యలను పరిష్కరించా లని అవార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య బుధవారం మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ వినతి పత్రం అందజేశారు. గత నాలుగు నెలల నుండి పట్టణంతో పాటు మూడో వార్డులోని శ్రీనగర్ కాలనీ, సింగర్ బేస్, శాంతినగర్, శాసనపల్లి రోడ్డులో గల పలు విద్యుత్ లైట్లు వెలగడం లేదని చీకటితో ఉండడంతో అవార్డు ప్రజలు తీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే ఆ సమస్యను తీర్చాలనీ కోరారు. ప్రస్తుతం వర్షాకాలం ఉన్నందున రాత్రి సమయా లలో విష జంతువులు సంచరిస్తున్నందున ప్రజలు భయాందోళనలకు గురవుతు న్నారని వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఆగస్టు 27 నుండి వినాయక చవితి ప్రారంభం అవుతుంది కాబట్టి వార్డులోని సింగర్ బేస్, శ్రీనగర్ కాలనీ, శాంతినగర్, శాసనపల్లి రోడ్డు లో గల వినాయక మండపాల దగ్గర సైతం మొలసిన మురికి కంప చెట్లను తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేయాలని శానిటైజ్ చేసి ప్రజల ఆరోగ్యా ఎన్ని కాపాడాలని అన్నారు. వీధులలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే మున్సిపల్ కమిషనర్ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. ఇందుకు స్పందించిన కమిషనర్ వార్డులలోని సమస్యలను పరిష్కరించి వీధిలైట్లను ఏర్పాటు చేస్తామని ఆయన మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య లకు వివరించినట్లు తెలిపారు.కాగా వినాయక మంట పాల దగ్గర తగు జాగ్రత్తలు తీసుకొని శుభ్రంగా ఉంచే విధంగా సిబ్బందికి ఆదేశాలు ఇవ్వనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న కానిస్టేబుల్ హర్ష

**ఊర్కొండ ఆగస్టు 20, ( జనం సాక్షి )**
మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి బోనాల సందర్భంగా పూజ చేస్తున్న క్రమంలో చిన్న కుర్వ శివ అనే వ్యక్తి రెండు తులాల బంగారు గొలుసు పోగొట్టుకు పోయింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ హర్షకు ఆ గొలుసు దొరుకగా నిజాయితీగా తను ఏఎస్ఐ లచ్చి నాయక్‌తో కలిసి బాధిత వ్యక్తికి అందజేయడం జరిగిందని స్థానికులు తెలిపారు. కానిస్టేబుల్ హర్ష నిజాయితీకి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రతీ ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలి

**- హర్ ఘర్ తిరంగా సైకిల్ ర్యాలీ**

**- ఎన్‌సిసి కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్**



**మక్తల్, ఆగస్టు 20 (జనంసాక్షి)**
ప్రతీ ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని ఎన్‌సిసి కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ అన్నారు. ఎన్‌సీసీ యూనిట్ మక్తల్ బాలుర పాఠశాల అద్వర్యంలో హర్ ఘర్ తిరంగా అంటూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ సమైక్యతకు సంబంధించిన నినాదాలు చేస్తూ, పుర వీధుల గుండా సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్బంగా లక్ష్మణ్ మాట్లాడుతూ చిన్నతనం నుండే జాతీయ భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎంతో మంది త్యాగఫలమే మన దేశ స్వాతంత్రం కావునా దేశం పట్ల ప్రతీ పౌరుడు భాద్యతను కలిగి ఉండాలన్నారు. మహనీయుల త్యాగాలను మరవొద్దు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా దేశ పౌరులందరూ సోదర భావాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

## కోనేరును పరిశీలించిన ఆర్కిటిక్ నిపుణురాలు కల్పన

**మక్తల్, ఆగస్టు 20 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి కోనేరును ఆలయ వంశపారం పర్యకర్త ప్రాణేశాచారి, ఆర్కిటిక్ కల్పన అధికారులు, నాయకులు బుధవారం రోజు పరిశీలించారు. రాబోయే జాతరలోపు కోనేరును భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలన్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో మున్సిపల్ ఏఈ నాగశివ, కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, బి.గణేష్ కుమార్, ఎ.రవి కుమార్ లతో కలిసి పరిశీలించారు. అతి త్వరలో కోనేరు సుందరీకరణ పనులు చేపట్టే విధంగా రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. దీంతోపాటు రాంలీల మైదానం శుభ్రతలు పాటించే విధంగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ వెంకటేష్, గోవర్ధన్, బోయ నరసింహ, దాసరి నరసింహ, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాలకు,విద్యార్థులు దూరంగా ఉండాలి

**మల్దకల్ఆగస్టు 20(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హ్యూమన్ ట్రాఫి కింగ్, మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలనపై అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు హ్యూమన్ ట్రాఫికింగ్ మాదకద్రవ్యాల నిర్మూలనపై నార్కోటిక్ హ్యూమన్ ట్రాఫికింగ్ టీం వారిచే అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల బారినపడి తమ భవిష్యత్‌ను బుగ్గిపాలు చేసుకోకూడదని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెం ట్ కృష్ణ 1908 ,విద్యార్థుల పై సోషల్ మీడియా యొక్క ప్రభావం వాటి పర్యవసానా ల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, నార్కోటిక్ టీమ్ సభ్యులు ఎస్సై కేశవరావు, ఏఎస్ఐ ఈశ్వరయ్య, కానిస్టేబుల్ రాజు, ఉపాధ్యాయులు జ్యోతి నాగేశ్వరరావు,జాకీర్ హుస్సేన్,బలరాం, ప్రదీప్,లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## రేమద్దుల వెంగళాయ చెరువు కాలువకు బిడ్జి నిర్మాణం చేపట్టాలి

**సీపీఎం డిమాండ్**

**వనపర్తి, ఆగష్టు 20 (జనంసాక్షి):**
పాన్ గల్ మండల పరిధిలోని రేమద్దుల గ్రామ శివారులోని వెంగళాయ చెరువు వెనుక గల పెద్ద కాలువపై బ్రిడ్జిని నిర్మించాలని పలువురు సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం రెమద్దుల నుంచి సింగయిపల్లి రోడ్డులో తెగిపోయిన వెంగళాయ చెరువు కాల్వను సందర్శించడం జరిగింది. సందర్శించిన ఈ సందర్బంగా సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మహ్మద్ జబ్బార్ మాట్లాడుతూ వెంగాళాయి చెరువు వెనకాల పెద్ద కాల్వ భారీ వర్షాలకు నీరు ఉదృతంగా పారుతుతున్నది. గత వారం రోజులుగా రైతులు పంట పొలాలకు -పశువులను చూసుకోవటానికి వెళ్ళటం లేదు.దీనికి కారణం గత ప్రభుత్వం,ఈ ప్రభుత్వం బిడ్జి నిర్మాణం చేయాలనీ విజ్ఞప్తి చెసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దాదాపు 50 మీటర్లు నీరు పారుతున్నాయి. రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చిన్న నీటి పారుదల అధికారులు వెంటనే సందర్భించి బిడ్జి మంజూరుకు ప్రభుత్వనికి ప్రతిపాదనలు పంపాలని డిమాండ్ చేశారు. నల్లకుంట అలుగు దగ్గర బిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ప్రక్కన కాంట్రాక్టర్ నాసిరకం పైపులు వేయడం వలన భారీ వర్షాలకు పైపులు కొట్టుకపోయి రాకపోకలు బస్సులు ఆగిపోయినవి. పంచాయితీ రాజ్ అధికారులు పెద్ద పైపులు వేసి రవాణా సౌకర్యం పునరుద్దరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుంటి వెంకటయ్య,మండల కమిటి సభ్యులు ఎం.వెంకటయ్య, భాస్కర్, నిరంజన్, ఆవుల నిరంజన్ కె.వెంకటయ్య, రేవతి రెడ్డి, కోదండరాములు, ఖాజా, భాస్కర్ గౌడ్, శివరాజు వెంకటయ్య, కుమార్ సురేందర్, వెంకటేష్, పల్లె ఆంజనేయులు పాల్గొన్నారు.



## సైన్స్ అంశాల పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలి

**మక్తల్, ఆగస్టు 20 (జనంసాక్షి)**
శ్రీ సరస్వతీ శిశుమందిర్ మఖ్తల్ పాఠశాల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత జ్ఞాన విజ్ఞాన మేళను మఖ్తల్ పట్టణంలోని వాసవి కల్యాణ మంట పంలో నిర్వహించారు.నారాయణ పేట జిల్లాలోని 7 శిశుమందిరాలకు చెందిన విద్యార్థులు గణితం, విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన రకరకాల ప్రదర్శ నలు నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. అన్ని పాఠశాలల నుండి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విజ్ఞాన మేళ ప్రారంభ కార్యక్రమా నికి నారాయణ పేట జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజులు, మండల విద్యాశాఖాధికారి అనిల్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల ప్రదర్శనలు పరిశీలించి ప్రదర్శనలు చాలా చక్కగా ఉన్నాయని కితాబిచ్చారు. రాబోయే కాలం అంతా శాస్త్ర విజ్ఞానంపైనే ఆధారపడి ఉంటుందని అందుకు అనుగుణంగా విద్యార్థులు సైన్స్ అంశాల పట్ల తమ ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. విద్యార్థుల లో శాస్త్ర సాంకేతిక భావన పెంపొందించేందుకుశ్రీ సరస్వతీ శిశు మందిరాల కృషి అభినందనీయమని అన్నారు. ప్రయివేటు రంగంలో విద్యా బోధన వ్యాపారంగా చేస్తున్న కొన్ని విద్యాసంస్థలున్నప్పటికీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా విలువలతో కూడిన విద్యను అందిస్తున్న శిశుమందిరాల సేవ ఎంతో కొనియడదగినదని అన్నారు. అనంతరం విశేష ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి, పాఠశాల కమిటీ సభ్యులు ప్రథమ ద్వితీయ బహుమతులు అందించారు.జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు విభాగ్ స్థాయిలో పాల్గొని గెలుపొందాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిల్లా కమిటీ సభ్యులు కుంటి ఎల్లప్ప, జిల్లా అధ్యక్షులు బాలరాజు, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కృష్ణయ్య, మనసాని వెంకటేష్, రఘుప్రసన్న భట్, కొండా విజయ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, కావలి వెంకటేష్, పాఠశాలల విద్యార్థులు ఆచార్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## భూ నిర్వాసితులకు అండగా ఉంటాం

**- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
భూ నిర్వాసితులకు అండగా ఉంటామని నారాయణ పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి తెలిపారు.నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోయిన దామరగిద్ద మండలం బాపన్ పల్లి లో 32 మంది రైతులకు చెందిన 6.28 ఎకరాల భూమికి సంబంధించిన రూ.95,68,032 లక్షల నష్టపరిహారం చెక్కులను బుధవారం సాయంత్రం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆమె తెలిపారు. వాస్తవానికి రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కింద భూములు పోయినా ఇంత వరకు ఇంకా రైతులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందలేదని, మన జిల్లా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నందుకే భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం డబ్బులను అందజేయడం జరుగుతుందన్నారు. భూనిర్వాసితులు నిరాశ చెంద వద్దని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిలో భూనిర్వాసితులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను ఇవ్వడం అభినందనీయం అన్నారు. రైతుల మేలు మరచిపోలేమని తెలిపారు. ఇన్నేళ్లు ఎడారిగా ఉన్న ఈ ప్రాంతం నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకంతో పచ్చ బడుతుందని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.
















# సమాచార విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో ఆగస్టు 20 జనంసాక్షి**
సమాచార విప్లవ పితామహుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కంప్యూటరైజేషన్, టెలిక మ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతు ందని అన్నారు. రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. దేశానికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీ యమని, కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. వనపర్తిలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజ య్ చందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ నెంబర్స్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ, అన్ని వార్డుల అధ్యక్షులు, సేవాదళ్ ఐఎన్‌టియుసి వర్ఫ్బ బోర్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**నేటి తరానికి ఆదర్శప్రాయుడు రాజీవ్ గాంధీ**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 20 (జనం సాక్షి) :**
నేటి తరానికి ఆదర్శప్రాయుడు రాజీవ్ గాంధీ అని వక్తలు అన్నారు. ప్రప్రథమంగా అశోక్ టాకీస్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలవేసి, తదానంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి రాజీవ్ గాంధీ చిత్రపటానికి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్లా కొత్వాల్‌తో కలిసి నివాళ్లు అర్పించారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ యాడ్ చైర్పర్సన్ బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రి, చంద్రకుమార్ గౌడ్, సంజీవ్ ముదిరాజ్, ఫయాజ్,అవీజ్, ఆజ్మాత్, మాజీ కౌన్సిలర్ చిన్న, మునీర్, జాజిమొగ్గ నరసింహులు, మోతిలాల్, ప్రశాంత్, తిరుమల వెంకటేష్, ఉమర్, ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి**



**మక్తల్, ఆగస్టు 20 (జనంసాక్షి)**
మక్తల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ తక్కువ కాలం ప్రధానిగా పనిచేసినా, భారతదేశాన్ని ఆధునిక దిశలో నడిపించేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలకు, సమాచార సాంకేతికత విస్తరణకు, యువతకు కొత్త అవకాశాలు కల్పించడానికి రాజీవ్ గాంధీ వేసిన పునాదుల వల్లే నేటి భారతదేశం ఒక శక్తివంతమైన, ఆధునిక దేశంగా ఎదిగిందని గుర్తుచేశారు. అభివృద్ధి, సమానత్వం, సద్భావనతో కూడిన సమాజం రాజీవ్ గాంధీ కల అని, ఆ కలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**

**- టీజీ ఐఐ సి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 20 (జనం సాక్షి )**
దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్క్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఇది ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేసిన రాజీవ్ గాంధీ అని అన్నారు దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబం అని ఆమె కొనియాడారు దేశం కోసం చేసిన సేవలను కొని ఆడారు ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, సంతోష్, మహేష్, జైపాల్ రెడ్డి ,తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాలలో ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి**

**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 20 :**
స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా బుధవారం కొమ్మూరి ప్రతాపరెడ్డి క్యాంప్ కార్యాలయంలో చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ మంజ మల్లేశం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమ్మురవి, పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల మల్లేశం, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బందిగా రాకేష్ కృష్ణన్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, బూమని బాలరాజు, ఆడెపు చంద్రయ్య పాల లక్ష్మినారాయణ, ముస్త్యాల యాదగిరి ఆడెపు నరేందర్, అల్లం శ్రీనివాస్, భైరగోని భాను,బూమని బాలరాజు, నీలం సన్నీ,బూడిగే వెంకటేష్,వెలగలా రఘువీర్,అంబాల రాము,పశ్చిమడ్ల వెంకటయ్య,అంబటి అంజయ్య గౌడ్, జిల్లా రాజేశం, గూడ రాజిరెడ్డి, బండి శ్రీనివాస్, బుట్టి బిక్షపతి, మల్లిగారి నర్సింహులు, ఆరుట్ల వినీత్, గదరాజు సురేందేర్, ధనుష్ పాల్గొన్నారు.

**రాజీవ్ గాంధీ హయాంలో విప్లవాత్మక మార్పులు**

**- డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 20:జనం సాక్షి)**
దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం నాడు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, సిరాజ్ ఖాద్రీ, జహీర్ అఖ్తర్, సాయిబాబా, అజ్మత్‌అలీ, రాములుయాదవ్, గంజి ఆంజనేయులు, పీర్ సాధిక్, ఆవేజ్, జహీర్ తదితరులుపాల్గొన్నారు.

**వెల్దండ మండల కేంద్రంలో..** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతి రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి, పర్వత్ రెడ్డి, కొయ్యల పుల్లయ్య, ఎర్ర శ్రీను, మట్ట నాగేష్ గౌడ్, కడారి శ్రీనివాస్ యాదవ్, హరికిషన్ నాయక్, అంజి నాయక్, మట్ట భరత్ గౌడ్, రాహుల్ నాయక్, జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వల్లనే యూరియా కొరత

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్



**చేర్యాల ఆగస్టు 20 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకుండా కుట్ర చేస్తూ కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేయడమే కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంధిగ రాకేష్ కృష్ణన్ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రము నుంచి గెలిచిన బిజెపి పార్టీ ఎంపీలు 8మంది, ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నా తెలంగాణ రైతులు యూరియా కోసం హరిగోసలు పడుతుంటే మీ కండ్లకు కనబడటం లేదా..? అని ప్రశ్నించారు. మంగళవారం పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ధర్నా ఆందోళన చేస్తేనే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే సరఫరా చేస్తాం అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినందని గుర్తు చేశారు. వెంటనే తెలంగాణకు యూరియా కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు.

## అనుమతి తీసుకోండి : ఎస్ఐ



**పాపన్నపేట, ఆగస్టు 20 (జనంసాక్షి) :**
గణేష్ మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా ఆన్ లైన్ లో అనుమతి తీసుకోవాలని నిర్వాహకులకు బుధవారం పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. భారీ విగ్రహాలతో నిమజ్జన సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని,మండప సుందరీకరణకు విద్యుత్ తో జాగ్రత్తగా ఉండాలన్నారు. శోభయాత్ర,నిమజ్జన సమయంలో యువకులు మత్తు పదార్థాలు సేవించవద్దని,నీటి లోతుకు వెళ్లొద్దని హెచ్చరించారు. పండుగ వేళ భక్తి భావంతో ఉండాలని,ప్రమాదలకు చోటు ఇవ్వొద్దని వివరించారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాల పరిశీలన



**రాయికోడు ఆగస్టు 20 (జనం సాక్షి) :**
గత కొన్ని రోజులుగా తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పొలాల్లో నీరు నిలిచిన మాటూర్ కంజమాల్పూర్ గ్రామాలలో తీవ్రంగా పంట నష్టం వాటిల్లిన పొలాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి సారిక పలువురు సిబ్బందితో కలిసి పరిశీలన చేశారు. పంట పొలాలను పరిశీలించి ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. భారీ వర్షాలకు పత్తి, పెసర,మినుము,మిర్చి మరియు చెఱకు తదితర పంట పొలాల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండటం కారణంగా ఎరువులను స్ప్రే రూపంలో పిచికారి చేయాలని ఆమె సూచించారు. అధిక వర్షాల వలన నేలలో నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం మూలాన మొక్క ఎరువులను గ్రహించుకోలేదు కావున పిచికారీ చేయడం వలన ఎరువులను గ్రహించుకునే సామర్థ్యం పెరుగుతుందని, పొలాల్లో నిలిచి ఉన్న నీటిని కాలువల ద్వారా తీసి 19:19:19 ను ఎకరాకు కేజీ చొప్పున,నానో యూరియా ను పిచికారి చేయాలన్నారు. ఎండు తెగులు సోకితే కాపర్ ఆక్సి క్లోరైడ్ ను లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శివ కుమార్,నిఖిల్,నవీన్,రమేష్ మాజీ సర్పంచ్ లు నరేష్, ప్రవీణ్, నాయకులు విలాస్ రెడ్డి, నాగేష్ ఇరు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వాగుపై బ్రిడ్జిని నిర్మించాలి

**వనపర్తి,ఆగష్టు20(జనంసాక్షి):** వ్యవసా పొలాలకు వెళ్ళే రైతులకు అడ్డంకిగా ఉన్న రేమద్దుల గ్రామ వెంగళాయ చెరువు వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని కోరుతూ మైనర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ మధుసుధన్ రావుకు పలు ప్రజా సంఘాల నాయకులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. వర్షాకాలం లో రైతులు పొలాలకు వెళ్లడానికి , రావడానికి వాగులో నీరు భారీగా పోతున్నందున రైతులు కూలీలు వెళ్లడానికి చాలా కష్టంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జబ్బార్. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కార్యదర్శి ఏ. లక్ష్మి,జిల్లా అధ్యక్షురాలు సాయి లీల, లలిత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో రెవెన్యూ అదనపు కలెక్టర్ తనిఖీ







**రాజాపూర్, ఆగస్టు 20(జనంసాక్షి) :** మండల కేంద్రంలో రాజాపూర్ కె.జి.బి.వి పాఠశాలలో రెవెన్యూ అదనపు కలెక్టర్ నర్సింహా రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల ఆవరణలో పారిశుద్యం, వంటసామాగ్రీ, విద్యార్థినుల వసతి గదులను పరిశీలించారు. బియ్యం సంచులలో నుండి బియ్యం తీసి ఎలాఉన్నాయో పరిశీలించారు. విద్యార్థినులను భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకు న్నారు. ఉపాధ్యాయుల బోధనా ఎలా ఉందని విద్యార్థినులను అడిగారు. రాజాపూర్ పి.హెచ్.సిని సందర్శించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ నర్సింహా రెడ్డి ఆసుపత్రిలో రోజు ఎంతమందికి వైద్య సేవలు అందిస్తున్నారని డాక్టర్ సుష్మీతను అడిగి తెలుసుకున్నారని, దానికి ప్రతి రోజు ఆపి సేవాలు దాదాపు 90మంది కి, నెలలో పది వరకు ప్రసవాలు జరుగుతున్నట్లు డాక్టర్ తెలిపినారు.

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి : ఎస్సై




**వీపనగండ్ల ఆగస్టు 21 (జనం సాక్షి)** వీపనగండ్ల మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక మండపాల ఏర్పాటు కోసం పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలని స్థానిక ఎస్సై కె రాణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటు, మండపాల కోసం అనుమతి తీసుకోవాలని ఉత్సవాల కమిటీలకు సూచించారు. అదేవిధంగా నిమజ్జనం కోసం డీజే లాంటి సౌండ్ కు అనుమతి లేదని అన్నారు. వినాయక నిమజ్జనం రోజులలో నియమ నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించి పండుగను ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించుకోవాలని అన్నారు.

# విగ్రహా ప్రతిష్టాపలో టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట ఆగస్ట్ 20(జనం సాక్షి)** పట్టణంలోని లోపలికోట శ్రీ హనుమాన్ మందిరంలో ఈశ్వర, నందీశ్వర, నవగ్రహా విగ్రహా పునర్ ప్రతిష్టాపన కార్యక్రమంలో టిజి ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయంలో పురహితులు సర్వోత్తమ్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజతో ప్రారంభమై నవగ్రహ విగ్రహాలను పూల మంత్ర, జలాధి వాసం, హోమ మంటప ప్రవేశ కార్యక్రమం చేపట్టారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా పూర్ణాహుతి చేపట్టారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మనసు తేలిక పడుతుందని, ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని సూచించారు. నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల జగ్గారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ చైర్మన్ నాగారం శ్రీనివాస్, వార్డు మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజుగౌడ్, లోపలి కోట పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, శంకర్ గౌడ్, రాయిపాడు రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్, నాయకులు కోడూరి శరత్, విష్ణువర్ధన్ రెడ్డి, తుకారం, బిట్ల ప్రేమ్, ఆలయ కమిటీ సభ్యులు పోల మనోహర్ నిర్మల, గాజుల అశోక్, బాల్రాజ్, జలరం మనోహర్, గుణాల సత్యనారాయణ, పోల సంగమేశ్వర్, లోపలి కోట పద్మశాలి సంఘం సభ్యులు



నాగారం పెంటయ్య, మునిపల్లి వెంకటేశం, మునిపల్లి మాణిక్, గాజుల ప్రవీణ్, పొన్న మారుతి, సంకూరి శ్రీనివాస్, పద్మ గణేష్, గున్నాల శివ, గున్నాల సంజీవ్, పద్మ మల్లేశం, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు



**కల్హేర్ ఆగస్టు 20 (జనం సాక్షి)** కల్హేర్ మండలంలో కృష్ణాపూర్ గ్రామంలో (పిఎస్ సిఎస్) సైటీ పాలకవర్గం ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి ప్రహరీ గోడను నిర్మించ వద్దు అని సంబంధిత అధికారి నుం క్యాన్సల్ ఆర్డర్ ఉన్నపటికీ కూడా లెక్కచేయకుండా బిఆర్ఎస్ నాయకులు చేస్తునటువంటి భూమి పూజ చేస్తుండగా స్టానికి కాంగ్రెస్ నాయకులు అడ్డుకు న్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సొమ్ము ప్రజలకు అవసరమయ్యే విధంగా యుటిలైజ్ చేసుకోలేవాలి ఇలా ఆవారా ఖర్చులు చేయొద్దు అని చెప్పి హెచ్చరించారు. ప్రహరీ గోడ కన్నా ఒక గోదాం కట్టుకుంటే అక్కడ ఎరువులు నిల్వువ ఉంచడానికి ఆస్కారం ఉంటది కాబట్టి ఈ డబ్బులు ఒక గోడౌన్‌కి కేటాయించుదము అని గ్రామస్థుల సమక్షంలో చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మల్డోడి తుకారాం, విట్టల్, పండరి, మాసంపల్లి కృష్ణా ముదిరాజ్, కమ్మరి సంగమేశ్వర్, సాయిలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

**- టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**




**సదాశివపేట ఆగస్ట్ 20(జనం సాక్షి)** స్వయం శక్తితో వ్యాపార రంగాల్లో ఎదగాలనుకునే యువతకు ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సదాశివపేట పట్టణంలో నిర్వాహకులు వాదోని చంద్రశేఖర్ నూతనంగా ఏర్పాటు చేసిన హలో మొబైల్స్ ప్రారంభోత్సవ వేడుకల్లో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత నేటి కాలానికి అనుగుణంగా అన్ని రకాల నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, లక్ష్మీ ప్రసన్నా శంకర్ గౌడ్, రాయిపాడు రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడూరి శరత్, తుకారం, బిట్ల ప్రేమ్,మైనారిటీ నాయకులు చోటు బాయ్, లతీఫ్, సాబీర్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్లపై ఏరులై పారుతున్న డ్రైనేజీ నీళ్లు

**ప్రమాదాలకు నిలయంగా మారిన కొమురవెల్లి కొమురవెల్లి జాతర లోని రోడ్లు పట్టించుకోని అధికారులుమహిళా సంఘం జిల్లా కార్యదర్శి అత్తిని శారద**



**కొమురవెల్లి ఆగస్టు 20 (జనం సాక్షి) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి రోడ్లు గుంతలు పడి డ్రైనేజీ నుండి వాటర్ రోడ్లపై ప్రవహిస్తున్నాయని మహిళా సంఘం ఐద్వ జిల్లా కార్యదర్శి అత్తిని శారద అన్నారు. మహిళా సంఘం బృందంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అన ంతరం ఆమె మాట్లాడుతూ జాతరలోని రోడ్లపై డ్రైనేజీ వాటర్ పారుతుండడంతో ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి నెలకొన్నది వాహనదారులు ఆ రోడ్ల వెంబడి పోతుంటే ప్రాణా లు అరచేతుల పెట్టుకొని పయనిస్తున్నారని ప్రమా దాలకు నిలయంగా మారినవి చాలామంది ప్రయా ణికులు, భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి డ్రైనేజీ వాటర్ పైకి రాకుండా చేసి రోడ్లపై పడిన గుంత లను పూడ్చాలని ఆమె డిమాండ్ చేశారు.

## అంగరంగ వైభవంగా బోనాల పండుగ



**వెల్దండ ఆగస్టు 20 ( జనంసాక్షి ):** వెల్దండ మండల కేంద్రంలోని వివిధ కులాల సంఘాల ఆధ్వర్యంలో బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోనం కుండలను అలంకరించి మహిళలు నూతన వస్త్రాలు ధరించి నెత్తిన బోనం పెట్టుకొని భక్తి గీతాలు ఆలపిస్తూ డప్పుచప్పుళ్ళ మధ్య పట్టణంలోని పూర వీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. బోనాల ముందు పోతు రాజుల విన్యాసాలు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. ఊరేగింపుగా బయలుదేరి పోచమ్మ తల్లి బోనాలు ఆలయాలకు చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువకులు సిర్సనగండ్ల శేఖర్,దండు జగన్, బిట్టి సైదులు, జంగిలి ప్రసాద్,కట్ట అనిల్,ఈదులపల్లి ఆనంద్,గణేష్, యాదగిరి, కొయ్యల ప్రసాద్ యువకులు పెద్దలు గంగపోగు వెంకటయ్య,దండు బాలయ్య, కొయ్యల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే ఉంటాం







**ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి**

**మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి**

**అభిమానుల మధ్య ఘనంగా పేట ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు**





**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** వెనుకబడిన ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని మా తాత స్వర్గీయ చిట్టెం.నర్సిరెడ్డి, మా తండ్రి స్వర్గీయ. చిట్టెం.వెంకటేశ్వర్ రెడ్డిల ఆశయ సాధనలో మా వెంట నడిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం చివరి శ్వాస వరకు పనిచేస్తామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి మరియు మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డిలు అన్నారు. బుధవారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అభినందన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల,మధ్య జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఘనంగా జరుపుకున్నారు.జిల్లా ప్రభుత్వ అధికారులు, వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు శాలువా పూలమాలతో సన్మానించే శుభాకాంక్షలు తెలిపారు. మరికల్ మండల నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక గజమాలతో ఎమ్మెల్యే ను సన్మానించారు. అదేవిధంగా జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.30 మంది యువజన కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు.హిందూ,ముస్లిం మరియు క్రైస్తవ మత పెద్దలు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఓ ఆశయం కోసం మా మేనమామ కుంభం శివకుమార్ రెడ్డి 20 ఏళ్లుగా చేసిన కష్టానికి మీరందరూ తోడుగా నిలబడినందుకు నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను అన్నారు.ప్రజలు పదేళ్లు అధికారమిస్తే అభివృద్ధి చేయకుండా నేడు ప్రతిపక్షంలో ఉన్న కొందరు నాయకులు నాపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఎవ్వరు ఏం మాట్లాడినా వాటిని పట్టించుకోనన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేసుకుంటూ పోతానన్నారు.గత 10 ఏళ్లలో ఏ ప్రభుత్వం ఇవ్వని సంక్షేమం పథకాలు,కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లోనే అమలు చేసి అర్హులకు అందజేస్తున్నామన్నారు.10 ఏళ్లు అధికారమిస్తే చేయలేని పనిని ఈ 18 నెలల కాలంలో ఈ ప్రాంతానికి సాగునీరు ప్రాజెక్టు సాధించుకున్నామన్నారు.త్వరలో ఈ ప్రాంతానికి సాగునీరు అందించే ప్రజల స్వప్నం సహకారం చేస్తామన్నారు. విద్యా వైద్యం ప్రజలకు అందాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని, రాబోయే మూడేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన పిల్లలు అమ్ముకుంటూ ఆకలి చావులతో వలసలతో బీడువారిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఆనాడు పనిచేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి మరియు తన బావ చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డిల ఆశయ సాధన కోసం 20 ఏళ్లుగా నా వెంట నడిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ జిల్లా ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. గతంలో ముఖాలు చూసి సంక్షేమ పథకాలు ఇచ్చారని,ఈరోజు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో పేదలకు, అర్హులైన బడుగు బలహీన వర్గాలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు, పేట కొడంగల్ ఎత్తిపోతల నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతన్నలకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానన్నారు. వారి న్యాయమైన డిమాండును గౌరవించి వారికి నష్టపరిహారం పెంచే విధంగా ఈ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహతో నేరుగా రైతులతోనే చర్చించడం జరిగిందని తప్పకుండా ప్రభుత్వం నష్టపరిహారాన్ని పెంచుతుందని ఆశభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ సరాఫ్.నాగరాజ్,సుధాకర్, సీనియర్ నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి, గందే.చంద్రకాంత్,హరి నారాయణ భట్టాడ్,బోయ శరణప్ప,వివిధ మండలాల అధ్యక్షులు కావాలి నరహరి ముదిరాజ్, వీరన్న, సూర్య మోహన్ రెడ్డి, రవీందర్, విద్యాసాగర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు పుట్టి ఇదప్ప,కే.నరసింహారెడ్డి, వెంకట్రామారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ కాంత్ కుమార్, మాజీ కౌన్సిలర్లు మహేష్, అమీరుద్దీన్,మారుతి,కిసాన్ సెల్ అధ్యక్షులు ఎండి గౌస్ మహమూద్ ఖురేషి,ఖాజా, సతీష్ గౌడ్,వెంకు గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, యూసఫ్ తాజ్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

# సామాజిక సేవలో అగ్రగామిగా లయన్స్ క్లబ్



**కల్వకుర్తి ఆగస్ట్ 20 ( జనం సాక్షి )**
సమాజంలో సామాజిక సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అగ్రగామిగా కొనసాగుతున్నదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు కితాబు ఇచ్చారు. బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు 300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వందల కోట్ల రూపాయలు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర గొప్పదన్నారు. ఎంతోమందికి కంటి చికిత్సలు నిర్వహించి ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు. లైన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మరిన్ని సేవలందించాలని రమేష్ బాబు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుబచ్చు రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందిస్తున్నారు. సేవలకు ప్రత్యేకం లైన్స్ ఇంటర్నేషనల్ అన్నారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలతోనే సార్ధకత లభిస్తుందన్నారు. జూలూరు రమేష్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు భోజనం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్, పోలా రాజేందర్,అప్పయ్యపల్లి శ్రీనివాస్, జూలూరు సత్యం, జూలూరు ప్రకాష్, పాలకూర రవి గౌడ్, గణేష్ దార మౌని, శివ్వా జగదీశ్వర్ ,గోవిందు చంద్రయ్య, బాదం రాఘవేందర్,గుగ్గిలాషంకర్, జూలూరు సాయిబాబు, నారాయణ రాజు తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.





# పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దు

**- చిన్నారులను తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడి ఉపాధ్యాయులదే**

**- అంగన్వాడి కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ**

**- ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ**

**సంగారెడ్డి, ఆగస్టు 20( జనం సాక్షి ):** అంగన్వాడి కేంద్రాలలో, గర్భిణులకు, కేంద్రాలలో చదివే పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దని ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ నిర్వాహకులకు సూచించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్నచెల్మెడ, అల్లాపూర్, పెద్ద గోపులారం 1వ అంగన్వాడి కేంద్రాలను సిడిపిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలలో గర్భిణులకు, బాలింతలకు, కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు అందించే ఆహారంపై ఆరా తీశారు. కేంద్రాలలో ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనను పరిశీలించారు. చిన్న చెల్మెడ అంగన్వాడి కేంద్రంలో వండిన ఎగ్ బిర్యానీని బాలింతలకు, గర్భిణులకు సిడిపిఓ స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలలో అందించే ఆహారంపై నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. కేంద్రాలలోని పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడి ఉపాధ్యాయులదేనని ఆమె అన్నారు. పిల్లలకు ఆట పాటలతో అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు మీనాక్షి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# వివాహానికి ఆర్థిక సహాయం



**రాజాపూర్ ,ఆగస్టు 20(జనంసాక్షి) :** మండలంలోని చోక్కంపేట్ గ్రామపంచాయతీకి చెందిన తేనేటి లక్ష్మయ్య కూతురు విజయలక్ష్మి వివాహానికి బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి రూ.10,000/- ఆర్థిక సహాయం అందించారు. మాజీ సర్పంచ్ కృష్ణయ్య, అజీ మెద్దీన్, మల్లేష్, శాంతయ్య, అజీమ్, యాదయ్య, రాజు, రాజు, శేఖర్, నర్సింహ, శంకరయ్య, చెన్నయ్య, మల్లేష్, రాంచంద్రయ్య, కుమార్, సత్తయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి

**- ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)**
:ప్రజలకు బాధ్య తాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగు తాయని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. కోస్గి పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తూన్న ఆంజనేయులు ఎస్సీగా పదోన్నతి పొందారు. బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌నీ ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఆంజనేయులుకు ఎస్సైగా రెండు స్టార్‌లను అలంకరించి అభినందనలు తెలియజే సారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా, నమ్మకాన్ని కలిగించడంతో పాటు,నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని తెలియజేశారు. ఎస్సైగా పదోన్నతి పొందిన ఆంజనే యులుని కోస్గి పోలీస్ స్టేషన్ ఎస్సై 2గా బదిలీ చేశారు.





## మహిళను కాపాడిన కానిస్టేబుల్‌ను సన్మానించిన బిజెపి నాయకులు

**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 20 :** చేర్యాల పెద్ద చెరువు లోకి దూకి ఆత్మ హత్య యత్నానికి ప్రయత్నించిన మహిళను చేర్యాల రైటర్ కానిస్టేబుల్ స్వామి తన ప్రాణాలకు తెగించి కాపాడి ఒడ్డుకు చేర్చిన నేపథ్యంలో బుధవారం రోజు బిజెపి నాయకులు స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ సంజీవులు గౌడ్, పట్టణ అధ్యక్షులు కర్ర తిరుపతిరెడ్డి, చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, సీనియర్ నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి, ముచ్చంతుల సిద్ధారెడ్డి, కాటం సురేందర్, కాశెట్టి పాండు, కొట్టె చంద్రమౌళి,గుడ్ల అంజయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు యాసరేణి లక్ష్మీపతి, చేర్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్దు లింగం, కుర్రారం బాల నరసయ్య, చేర్యాల మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, చల్లా బాల్ రెడ్డి, అవుషర్ల నర్సింలు, ఉట్లపెల్లి సురేష్, ముస్త్యాల శ్రీనివాస్, కాసుల మల్లేశం, ఖాతా నాగరాజు, బొప్పర్ల ఆంజనేయులు,భాను ప్రకాశ్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన డిఇఓ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** ఎస్ఎఫ్ అండర్ 15 ఇయర్స్ విభాగంలో జరిగిన 18 19 తేదీల్లో గురుకుల విద్యాపీట్ ఇబ్రహీంబాద్ రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో నారాయణపేట బాలికల జట్టు మూడో స్థానం సాధించిన క్రీడాకారులను డీఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ నరసింహులు, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ సిబ్బంది ఉదయభాను, ఫిజికల్ డైరెక్టర్స్ సాయినాథ్ రవి కుమార్ నరసింహ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు జగదీష్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలి

డిస్ట్రిబ్యూషన్ లైన్స్ పాడై సరఫరాకు ఇబ్బంది అవుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న లైన్ల స్థానంలో మిషన్ భగీరథ లైన్ లు ఏర్పాటు చేశారని, అవి నాణ్యత లేకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయి అధికారులు సూచించారు. మిషన్ భగీరథ ద్వారా కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో మాదిరి 10 ట్యాంకుల ద్వారా మంజీరా నీటి సరఫరా జరగాలని జగ్గారెడ్డి అన్నారు. అందుకు తగ్గ ప్రణాళికలు, అవసరమైన నిధులేంత అనే విషయం పై బడ్జెట్ రూపొందించమని అధికారులకు సూచించారు. ఫిల్టర్ బెడ్ విస్తరణకు మూడు ఎకరాల ప్రైవేట్ లాండ్ కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గతంలో ఫిల్టర్ బెడ్‌కు కరెంట్ సరఫరా లేకపోతే సంగారెడ్డి ప్రజల కోసం సంవత్సరం పాటు నెలకు రూ.6.5 లక్షల చొప్పున ఏడాది పాటు రూ. 75 లక్షల జగ్గారెడ్డి స్వంత ఖర్చు తో జెనరేటర్ ద్వారా పవర్ సప్లయ్ చేసిన విషయాన్ని స్థానికులు గుర్తు చేశారు. ఫిల్టర్ బెడ్ కాంట్రాక్టర్ డబ్బులు ఇవ్వకపోతే సబ్ కాంట్రాక్టర్‌కు జగ్గారెడ్డి రూ. 20 లక్షల తన స్వంత నిధులను ఇచ్చిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ అధికారులు వాటర్ సప్లై అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తన్నీరు శరత్ రావు

**బెజ్జంకి, ఆగస్టు 20 (జనం సాక్షి):** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందినా మాజీ సర్పంచ్ ముక్కిస తిరుపతి రెడ్డి సోదరుడు ముక్కిస బాపురెడ్డి ఇటీవల మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను సింగిల్ విండో చైర్మన్ తన్నీరు శరత్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముక్కిస రాజిరెడ్డికి ఎడమ చేతికి గాయం కాగా పరామర్శించారు. కరివేద దేవేందర్ రెడ్డి,ముక్కిస తిరుపతి రెడ్డి,తాడూరి రాంరెడ్డి,పల్లె బాల్ రెడ్డి,చిలువేరు బాల్ రెడ్డి,ముక్కిస జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుతంగా పండగలు జరుపుకోవాలి

చూడాలని చెప్పారు. ప్రధానంగా విద్యుత్ శాఖ కు సంబంధించిన సమస్యలే అధికంగా ఉన్నాయని వాటిని వీలైనంత తొందరగా పరిష్కరించాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆమె ఆదేశం చారు. పట్టణ ప్రాంతాలతో పాటు, మండల కేంద్రాలు, గ్రామాలలో రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చడంతో పాటు రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు, ముళ్ళ పొదలను తొలగింప చేయాలని మున్సిపల్ కమిషనర్లు, డిపిఓకు ఆమె సూచించారు. అలాగే నిమజ్జన వేడుకలకు తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ చర్యలు చేపట్టాలన్నారు. నారాయణపేట, మక్తల్, కోస్గి పట్టణాలలో నిమజ్జన ఉత్సవాల సమయంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పట్టణ ప్రాంతాలలో జరిగే నిమజ్జన వేడుకలకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చా అవకాశం ఉందని, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏటా మాదిరిగానే ఈ సారి కూడా రెండు పండగలను స్నేహ భావంతో, సంప్రదా యంగా నిర్వహించి నారాయణపేట పేరును నిలపాలని ఆమె కోరారు.

## వనపర్తి వైద్య విద్యార్థికి నీట్ పీజీలో ఆల్ ఇండియా 16 ర్యాంక్



**వనపర్తి బ్యూరో ఆగస్టు 20 జనంసాక్షి**

వనపర్తికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ వైకుంఠ రెడ్డి మనవడు రిత్విక్ రెడ్డి ఈ ఏడాది నీట్ పీజీ పరీక్షల్లో అఖిలభారత స్థాయిలో 684 మార్కులతో 16వ ర్యాంక్ సాధించాడు. స్వప్న భాస్కర్ రెడ్డి దంపతుల ఏకైక కుమారుడు రిత్విక్ రెడ్డి చిన్ననాటి నుంచే చదువులో చాలా చురుకైన విద్యార్థిగా ముందున్నాడు. ప్రాథమిక విద్య నుంచి ఇంటర్మీడియట్ వరకు హైదరాబాదులో జరిగిన రిత్విక్ రెడ్డి 2019 నీట్ పరీక్షలు అఖిలభారత స్థాయిలో 430 ర్యాంకు సాధించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూపాల్ లో గల ఎయిమ్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. ఆ తర్వాత ఎలాంటి ప్రిపరేషన్ లేకుండానే గత ఏడాది అఖిలభారత స్థాయిలో నీట్ పీజీ పరీక్షలో ర్యాంక్ వచ్చినప్పటికీ తనకు నచ్చిన కోర్సు దగ్గరలో రావడం లేదనే ఉద్దేశంతో ఒక ఏడాది ఇంట్లోనే ప్రిపేర్ అయ్యాడు. 2025 నీట్ పీజీ పరీక్షల్లో అఖిలభారత స్థాయిలో 16 వ ర్యాంకు రాష్ట్రస్థాయిలో ఒక టవ ర్యాంకు సాధించి తల్లిదండ్రుల లక్ష్యాన్ని చేరుకున్నాడు. అలాగే చిన్ననాటి నుంచి తన మనవడికి అన్ని విధాల ఆర్థిక తోడ్పాటు అందించిన నానమ్మ ప్రమీల తాతయ్య వైకుంఠ రెడ్డిల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ మనవడు రిత్విక్ రెడ్డి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు తో పాటు జాతీయస్థాయిలో 16 వ ర్యాంకు సాధించడం వెంకటేశ్వర స్వామి కృపగా భావిస్తున్నామని వారు అన్నారు.

## గదరాజు చందుకు తెలుగు విభాగంలో డాక్టరేట్



**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 20 :** చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన గదరాజు చెందుకు ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన స్నాతకోత్సవంలో ఓయూ కులపతి(ఛాన్సర్), రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డా.నారాయణ్, వీసీ కుమార్ మొగులం చేతుల మీదుగా తెలుగు విభాగంలో డాక్టరేట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా చేర్యాల ప్రాంత శ్రేయోభి లాషులు, ఆత్మీయులు మిత్రులు గదరాజు చందుకు అభినందనలు తెలిపారు.

## బ్రాహ్మణ సంఘం రాష్ట్ర పీఆర్వో కమిటీ కన్వీనర్‌గా రాజశేఖర్ కులకర్ణి



**జోగిపేట ఆగస్టు 20(జనం సాక్షి) :** తెలంగాణ బ్రాహ్మణ సంఘ సేవా సమాఖ్య (టీ బీఎస్ఎస్ఎస్) పీఆర్వో కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా జోగిపేటకు చెందిన రాజశేఖర్ కులకర్ణి ఎన్నికయ్యారు మంగళవారం వరంగల్ లో జరిగిన కార్యక్రమం లో ఈమేరకు రాజశేఖర్ పదవి స్వీకార ప్రమాణం చేశారు. కాగా రాష్ట్ర న్యాయ విభాగం (లీగల్ సెల్) కన్వీనర్ గా సంగారెడ్డి కి చెందిన విజయ భాస్కర్ దేశ్ పాండే, కో కన్వీనర్ గా సంగారెడ్డి కే చెందిన రవిశంకర్ కుమార్‌లు కూడా పదవీ స్వీకార ప్రమాణం చేశారు. ఇక టీ బీఎస్‌-ఎస్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా శ్యామ్ రావు పట్వారీ, వాసుదేవ రావు సురేష్ జ్యోషి మహిళా విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గా శిరీష కులకర్ణి, యువజన విభాగం సహాయ కార్యదర్శులుగా పాండు రంగా రావు, మారుతి రావు, తిరుమల్ రావులు కూడా నియామకమయ్యారు. ఈ సందర్భంగా టీబీఎస్‌-ఎస్ఎస్ చైర్మన్ జగన్మోహన్ శర్మ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోత్కూరి రాము, వైద్య ప్రభాకర శర్మ, నెమలికొండ కిరణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎస్సై అబ్దుల్ ఖాదర్



**జడ్చర్ల, ఆగస్టు 20 (జనం సాక్షి):**

విద్యార్థిని, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్చర్ల ఎస్సై అబ్దుల్ ఖాదర్ అన్నారు. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు బుధవారం జడ్చర్ల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రజా భద్రత - పోలీసు బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎస్సై అబ్దుల్ ఖాదర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సురక్ష పోలీసు కళాబృందం పాటలతో పాటు, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, షీ టీమ్ సభ్యులు వివిధ సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన, నేరాల నివారణ, సమాజంలో ఐక్యత ప్రాముఖ్యత వివరించారు. పోలీసుల ఉనికి ప్రజల భద్రత కోసం, చట్టపరంగా జీవించే వారికి భయం అవసరం లేదని తెలిపారు. మహిళలు, బాలికలపై వేధింపులకు కఠిన శిక్షలు ఉన్నాయని, చిన్న వయసులో తప్పు ఆకర్షణలకు లోనుకాకుండా భవిష్యత్తు పాడుచేసుకోవద్దని, షీ టీమ్, భరోసా, సఖీ సెంటర్లు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని హామీ ఇచ్చారు. సైబర్ మోసాలకు లొంగకూడదని, మోసపోతే హెల్ప్‌లైన్ 1930 ను సంప్రదించాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మహబూబ్‌నగర్ జిల్లాను నేర రహితంగా మార్చే సంకల్పాన్ని నెరవేర్చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సురక్ష కళాబృందం సభ్యులు, మానవ అక్రమ రవాణా విభాగం సభ్యులు, షీ టీమ్ అధికారులు పాల్గొన్నారు.

## అర్హతున్న అందరిని గృహ జ్యోతి

- లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ

**న్యాల్ కల్, ఆగస్టు 20, (జనం సాక్షి) :**



ప్రభుత్వం 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తున్నప్పటికిని మండల కేంద్రమైన న్యాల్ కల్‌లో అర్హతున్న "గృహజ్యోతి" పథకం అందడం లేదని పలువురు లబ్ధిదారులు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతల దృష్టికి తీసుకువెళ్లారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "నూతన రేషన్ కార్డుల పంపిణీ" కార్యక్రమాన్ని రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు అందజే శారు. కార్యక్రమానికి ఎంపీడీఓ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, మాజీ జెడ్పిటిసి చంద్రప్ప, తదితరులు 42 గురికీ నూతన రేషన్ కార్డులను అందజేశారు. పరులైన ప్రతి ఒక్కరికి "గృహజ్యోతి" పథకం అందేలా ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్తామని శ్రీనివాస్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామిలు లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలోని అత్నూర్, డప్పూర్, మల్గి, మరియం పూర్, చాల్కి గ్రామాల్లో రేషన్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులతో పాటు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితికి విగ్రహాలు సిద్ధం

**- అడ్వాన్స్ చెల్లించి విగ్రహాలను బుక్ చేసుకుంటున్న యువకులు**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** వినాయక చవితి వారం రోజుల్లో ఉండడంతో నారాయణపేటలోని గణేష్ తయారీ కేంద్రాల్లో విగ్రహాలకు పెయింటింగ్ తో రూపురేఖలు వేసి అమ్మకానికి సిద్ధం చేశారు. కొందరు వ్యాపారులు హైదరాబాద్, షోలాపూర్, నుంచి విగ్రహాలను కొనుగోలు చేసి అమ్మకానికి పెట్టారు. గతేదాది కంటే ఈ సంవత్సరం విగ్రహాల రేట్లు కాస్త పెరిగాయి. గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాల కారణంగా కాస్త అమ్మకాలు తగ్గాయి అని వ్యాపారి కుమార్ నామోజీ తెలిపారు. బుధవారం వర్షం తగ్గుముఖం




పట్టడంతో యువకులు గణేష్ కేంద్రాలకు క్యూ కట్టారు. ఐదారు మంది కలిసి వినాయక విగ్రహాలను చూసి తమకు నచ్చిన విగ్రహానికి వ్యాపారులతో బేరసారాలు జరిపి వారికి కొంత నగదును ఇచ్చి బుక్ చేసుకున్నారు.




ఇదివరకే ధన్వాడ, కానుకుర్తి, దామరగిద్ద,, మక్తల్, సింగారం తదితర గ్రామాల యువకుల తో పాటు సరిహద్దు కర్నాటకలోని సైదాపూర్, యాద్గీర్ నుంచి వచ్చిన యువకులు వివిధ రూపాల్లో ఉన్న వినాయకుల విగ్రహాలను బుక్ చేసుకుని వెళ్లారు. దీంతో గణేష్ తయారీ కేంద్రాల వద్ద సందడి నెలకొంది.



# లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్‌కి స్పెషల్ కమాండెంట్ అవార్డు

**- అభినందించిన గవర్నర్ లయన్ అమర్ నాథ్**

**తూప్రాన్ ఆగస్టు 20 (జనం సాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ తూప్రాన్‌కు గర్వకారణంగా క్లబ్ సెక్రటరీ లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్ ప్రతిష్ఠాత్మ కమైన అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ కొంపల్లిలోనీ కేవిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన 320 డి డిస్ట్రిక్ట్ ఇన్‌స్టలేషన్ కార్యక్రమంలో రామ్ మనోహర్ సౌభాగ్య ఆధ్వర్యంలో జరిగిన "జననీ జన్మభూమిశ్చ" కార్యక్ర మం భాగంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలో లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ "లోకమాన్య బాల గంగాధర్ తిలక్" గురించి ప్రేరణ కలిగించే విధంగా ఆయన ప్రతిభా పాటవాలతో అద్భుతంగా స్పీచ్ ఇచ్చి విజయం సాధించి స్పెషల్ కమాండెంట్ అవార్డును




అందుకున్నారు. ఈ అవార్డును అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఇంటర్ నేషనల్ డైరెక్టర్ పి.ఎం.జె.ఎఫ్. లయన్ డాక్టర్ గంటమనేని బాబురావు గారి చేతుల మీదుగా లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్ గారు స్వీకరించ చడం విశేషం. ఈ సందర్భంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తూప్రాన్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, ట్రెజరర్ లయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త, లయన్ జె. దామోదర్ రెడ్డి, లయన్ నేతి సాగర్ గుప్త, లయన్ పాదాల కిరణ్, లయన్ సి.ఆర్. ప్రవీణ్ కుమార్ గౌడ్, లయన్ దేవత, శ్రవణ్ కుమార్ గుప్త, లయన్ సబ్బనీ సుమంత్ గుప్త, టి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని సి.ఆర్‌కి అభినందనలు తెలిపారు.

# రేపు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి రాక**

**మండల పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు**

**ఉప్పునుంతల ఆగస్ట్ 20 జనంసాక్షి :** బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రమైన ఉప్పునుంతల కొత్త యశోద ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు ఉంటుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ముఖ్య కార్యకర్తల ఉంటుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరవుతారని వారన్నారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు , పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కో ఆప్షన్లు, నాయకులు , పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొనగలరని వారు కోరారు అదేవిధంగా కార్యకర్తల కోసం మధ్యాహ్న భోజనం కూడా కల్పించడం జరిగిందని వారన్నారు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా కలిసి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు ఒక ప్రకటనలో కోరారు.



# గంగమ్మకు ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ఆగస్ట్ 20 జనంసాక్షి :** వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా ఉన్న చెరువు కుంటలన్ని నిండి అలుగు పారుతున్నాయి. కానీ మండల కేంద్రమైన శివ్వంపేట పెద్ద చెరువు 570 ఎకరాల విస్తీర్ణం పైచిలుకు ఉండడంతో పాటు వర్షం పడితే వరద వచ్చే ప్రాంతం కొద్దిగానే ఉండడం వల్ల పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నుండి అలుగు పారడానికి ఇంత సమయం పట్టింది. బుధవారం తెల్లవారుజాము నుంచే శివంపేట పెద్ద చెరువు పూర్తిగా నిండి అలుగు పారుతున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో గ్రామస్తులు జన సందోహంతో, డప్పు చప్పుళ్ల తో గ్రామం లోనుంచి గంగమ్మకు తిప్పను ఊరేగింపుగా తీసుకెళ్లి, పెద్ద చెరువులో అర్చకులు శాస్త్రుల శ్రీవత్సవ శర్మ చేత గంగమ్మకు ప్రత్యేక పూజలు చేయించి, చెప్పను నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, నాయకులు వారాల గణేష్, శ్రీనివాస్ గౌడ్, వజ్ర శ్రీనివాస్, ఇసు గారి అరుణ్ కుమార్, సరిగారి నారాయణ, వంజరి నర్సయ్య, బిస్కుంద్ అంజయ్య, బిజిలిపురం సత్తయ్య, షేక్ అలీ, వర్రె మల్లేష్ యాదవ్, వర్రే మహేష్ యాదవ్, వంజరి కళమ్మ ఇతర మహిళలు గ్రామ పెద్దలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కృత్యాధార భోధనను ప్రోత్సాహిద్దాం

**- కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్**

**కృష్ణ, ఆగస్టు 20 (జనం సాక్షి):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కున్సిలో పర్యవేక్షణలో భాగంగా గుడెబల్లూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ శివరాజ్‌తో కలిసి 3వ తరగతి తెలుగు పాఠం బాలభీముడు భోధిస్తున్న అనిత భోధనను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా బోర్డు పై పదాలు రాసి విద్యార్థులతో చదివించి అభినందించారు. అదేవిధంగా ఉపాధ్యాయులంతా కృత్యాధార భోధనను పాటించాలన్నారు. ప్రతి తరగతిలో తరగతి సామర్థ్యాలు తెలియజేసే చార్టు అతికించాలని పేర్కొన్నారు.

# అన్నదాతలకు యూరియా కష్టాలు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే



**మానవపాడు ఆగస్టు 20 (జనం సాక్షి)**

యూరియా కొరతను తీర్చాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావును అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కోరారు. బుధవారం హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో కలిసి మాట్లాడారు. జిల్లాలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి ఎరువులు అందక పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పనులు వదిలిపెట్టి యూరియా కోసం క్యూలో నిలబడాల్సి వచ్చిన అందడం లేదని ఆయన కార్యదర్శి దృష్టికి తీసుకొచ్చారు. యూరియా కూడా సరైన సమయానికి అందకపోతే అన్నదాతల ఆవేదన మరింతగా పెరుగుతుందని వారి బాధను అర్థం చేసుకొని యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన విన్నవించారు. కురుస్తున్న వర్షాల కారణంగా ఇప్పటికే పలుచోట్ల ఆయా పంటలు దెబ్బతింటున్నాయని ఆయన విన్నవించారు.

# వర్షాలకు రోడ్డు చిత్తడి చిత్తడి

**- ఇండ్లకు పోయేదేి ఎలా?**

**మానవపాడు, ఆగస్టు 20 (జనం సాక్షి )**

జోగులంబ గద్వాల జిల్లా, ఉండవల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలో పాత వైన్ షాప్ రోడ్డు ఈ దారి నుంచి మెయిన్ రోడ్ నుండి తమ ఇండ్లకు వెళ్లే దారిలో చిన్న వర్షం పడిన చిత్తచిత్తడై మా నివాస గృహాలకు పోవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. బురద ఉండడంతో రాత్రి సమయాలలో కింద పడినట్లు కూడా తెలిపారు. ఈ దారిలో దాదాపు 25 కుటుంబాలు నివసిస్తున్నారని చౌరస్తాలో నివాసం ఉండే బడే మియా వారి సమస్యను బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఈ దారిని నూతనంగా నిర్మించాలని కోరారు.



# శాంతియుతంగా పండగలు జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మతపరమైన పండుగలు ఊరేగింపుల సమయంలో డిజె సౌండ్ సిస్టమ్స్,పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, పెద్ద శబ్ద కాలుష్యం వచ్చే సిస్టంలను జిల్లాలోనిషేధించడమైనదని,అందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. రాబోయే గణేష్ ఉత్సవాలు, ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి లేదని ముందస్తుగా డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని, ఒక వేళ డీజేలను ఎవరైనా పెడితే వాటిని సీజ్ చేసి నిర్వాహకులపై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకో వడం జరుగుతుందని హెచ్చ రించారు. గణేష్ మండపాల వద్ద, ప్రధాన వీధుల్లో ఫ్లాగ్స్, రిబ్బన్స్ ఏర్పాటు చేసుకునే టప్పుడు ఇతరులకు ఇబ్బంది లేకుండా చేసుకొని పండగ ముగిసిన తర్వాత స్థానిక ఎస్.ఐ. మున్సిపల్ సిబ్బంది, మంటపాల నిర్వాహకుల సమక్షంలో వాటిని తీసివేయాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బం దులు ఉన్న లోకల్ పోలీ సులను సంప్రదించి జెండాల ను కట్టుకోని, తియ్యాలని, ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఎస్పీ తెలిపా రు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారికి ఎస్పీ పలు సూచనలు చేశారు. గణేష్ మంటపాల నిర్వాహకులు ఆన్ లైన్ అనుమతి తప్పనిసరి అని అన్నారు. గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన పోలీసు https://policeportal.tspolice.gov.in/ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆన్ లైన్ ఇన్ ఫర్ మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కోసమేనని, ఆ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి అని పోలీస్ శాఖ ఆన్ లైన్ ద్వారా అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని ఆ తర్వాతనే వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ మండపాల దగ్గర పూర్తి బాధ్యత మండప నిర్వహ కులదేనని, రోడ్డుపైన ప్రజల కు ఇబ్బందులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసు కోవాలని, ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ ప్రికా షన్స్ తీసుకోవాలని, దీపాలు పెట్టినచోట చుట్టూ ఇటుకల ను ఉంచాలన్నారు. ప్రజలు గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. అంతకు ముందు సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఏ ఈ ఎస్ నరసింహారెడ్డి, సీఐలు శివశంకర్, రామ్ లాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, విహెచ్‌పీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేఖ రాంబాబు, కన్న శివ కుమార్, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు భీమ్ చందర్ గౌడ్, మిర్చి వెంకటయ్య, ఊట్కూరు భాస్కర్, రఘువీర్ యాదవ్, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ వడ్ల శ్రావణ్, మక్తల్, మరికల్, ఊట్కూర్ మండలాల విహెచ్ పీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సులభంగా అర్థం అయేందుకే టీఎల్‌ఎం మేళా : ఎంఈఓ కృష్ణ

**జోగిపేట ఆగస్టు 20(జనం సాక్షి)**

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే టిఎల్‌ఎం మేళా నిర్వహిస్తున్నట్లు అందోల్ మండల విద్యాధికారి బండి కృష్ణ అన్నారు. బుధవారం అందోల్ లోని డి ఎల్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టిఎల్‌ఎం మేళకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమం అందోల్ మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఈ బోధన అభ్యాసాన్ని విద్యార్థులు సక్రమంగా తెలుసుకొని వినియోగించుకోవాలని తెలిపారు. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆకుల మా నయ్య మాట్లాడుతూ విద్యార్థుల లో దాగివున్న సృజనాత్మకను వెలికి తీయడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. అందోల్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిఆర్టియు మండల అధ్యక్షులు నరోత్తం కుమార్, కార్యదర్శి జనార్ధన్ గౌడ్, అందోల్ మండలం పి ఆర్ టి యు రూరల్ అధ్యక్షులు రాజమల్లు , ప్రధాన కార్యదర్శి మాయ చారి, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ కుమార చారి, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు పి సుభాష్ మురళీకృష్ణ, దేవిదాస్, రమేష్, రాధా బాయ్, రజిత లీల, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చండి

**- ఉపాధ్యాయుడు బి.ఎన్ వేణుగోపాల్, పోలీస్ నాగరాజును అభినందించిన గ్రామస్తులు మానవపాడు, ఆగస్టు 20 (జనం సాక్షి )**



మానవపాడు మండల కేంద్రంలోని స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ సుమారుగా 500 మంది విద్యార్థులకు పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు బిఎన్ వేణుగోపాల్, అదేవిధంగా మానవపాడు గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ బోయ నాగరాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో, విద్యార్థులకు టైబెల్టు, ఐడి కార్డు ప్రధానం చేయడం జరిగినదని వారు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉద్యోగరీతిలో ఉండాలని తెలిపారు. చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బి శివప్రసాద్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ఉదయ బృందం పాల్గొనడం జరిగింది. ఈ విధంగా విద్యార్థులకు ప్రధానం చేసినటువంటి వారికి ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు అందరు కూడా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా ఆశీర్వాదంతోనే తిరిగి ప్రజక్షేత్రంలోకి

**- బీఆర్ఎస్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే పల్లా**

**చేర్యాల ఆగష్టు 20 (జనంసాక్షి) :**



అనారోగ్యం నుండి కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టిన ఎమ్మెల్యే పల్లా స్థానిక చేర్యాల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన భారీ సభకు విచ్చేసి రానున్న స్థానిక సంస్థలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే త్వరగా కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలోకి వచ్చానని, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాలకు చెందిన నాయకులు భారీ సంఖ్యలో రావడం సంతోషాన్ని కలిగించిందని, ఇదే ఐకమత్యంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**- ఎస్సై రామకృష్ణ**

**శ్రీరంగాపూర్ ఆగస్టు 20 (జనం సాక్షి)**



శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఈనెల 27 బుధవారం నాడు వినాయక చవితి పండుగ సందర్భంగా మంటపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనిఎస్ఐ రామకృష్ణ తెలియజేశారు.



## ఇస్రో శాస్త్రవేత్త సుధీర్‌ను సన్మానించిన మాజీ మంత్రి

**వనపర్తి,ఆగష్టు20(జనంసాక్షి):** ఇస్రో శాస్త్రవేత్తగా ఎంపికైన మాజీ కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ కుమారుడు పెండెం సుధీర్ కుమార్‌ను మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన నివాసగృహంలో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సుస్థిర ఆర్థిక ప్రగతివల్లె కేంద్ర సర్వీసులలో యువత ప్రతిభ చాటుతున్నారని అన్నారు. యువత ఇష్టంతో కష్టపడితే అద్భుతాలు సృష్టిస్తారని సూచించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహించిన పోటీ పరీక్షలలో జాతీయ స్థాయిలో 51వ ర్యాంక్ సాధించి శాస్త్రవేత్తగా ఎంపిక కావడం వనపర్తి జిల్లాకే కాకుండా తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్,పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్,కె.మాణిక్యం,రఘువర్ధన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం తిరుమల్,కంచ.రవి,మహేశ్వర్ రెడ్డి, జోహెబ్, హుస్సేన్, చిట్యాల రాము,మల్లికార్జున స్వామి,పెండెం శ్రీనివాసులు, వెంకటస్వామి,తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు

**– జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. శ్రీను**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.శ్రీను సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని, సీఎం రేవంత్ రెడ్డి ఏ కార్యక్రమం జరిగినా డ్రగ్స్ నిషేధంపై గురించే మాట్లాడతారని ఆయన తెలిపారు. ప్రభుత్వం డ్రగ్స్ పై సీరియస్ గా ఉందని మన జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళా శాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. హైదరాబాద్ నగరంలో పాఠశాలల విద్యార్థులకు చాక్లెట్ రూపంలో మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని చెప్పారు. మన జిల్లాలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ,జూనియర్ జూనియర్ కళాశాలలోనే కాకుండా పాఠశాలలలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడారు. ఇటీవలే మక్తల్, ఊట్కూర్‌లో గంజాయి పట్టుకుని కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలలో డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎక్సైజ్ ఏఈఎస్ నరసింహారెడ్డి మాట్లాడారు. నారాయణపేటలో ఒక కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గతంలో కృష్ణ మండలంలో గంజాయి సాగు చేసిన రైతుపై కేసు నమోదు చేయించి, ఆ పొలానికి వచ్చే రైతు భరోసాను నిలిపి వేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ అదనపు కలెక్టర్‌కు తెలిపారు. ఏఈవోలు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళి గంజాయి సాగుపై నిఘా పెట్టేలా ఆదేశించాలని అదనపు కలెక్టర్ డీఏవోను ఆదేశించారు. నష ముక్త భారత్ అభియాన్ లో భాగంగా వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని ఆర్టీవో మేఘా గాంధీ తెలపగా.. మాదకద్రవ్యాల రవాణా ను వాహనాల తనిఖీ చేసి అరికట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పోలీసులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మాదక ద్రవ్యాల నిషేధాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో జరిగే ప్రతీ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల నిషేధ అంశాన్ని ఒక సబ్జెక్టు గా పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, సిఐలు శివశంకర్, రామ్ లాల్ , ఎక్సైజ్ ఎస్.ఐ. శిరీషా, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు పోరాటం ఆగదు




**మెదక్, ఆగష్టు 20 (జనం సాక్షి):** హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు కోసం నిర్వహించే మహాధర్నా విజయవంతం చేయాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, నందవరం రఘుబాబు పిలుపునిచ్చారు. పిఆర్‌టియు ఆధ్వర్యంలో జిల్లాలోని హవేలీఘన్పూర్ మండల పరిధిలోని రెండవ రోజు జక్కన్నపేట్ , బూరుగుపల్లి , కూచన్ పల్లి లో వివిధ పాఠశాలలో బుధవారం మహాధర్నా గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు సెప్టెంబర్ ఒకటవ తేదీన పెన్షన్ విద్రోహ దినముగా భావిస్తూ అదే రోజు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉద్యోగ ఉపాధ్యాయులతో కలిసి మహా ధర్నా కార్యక్రమం ఉంటుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మరియు జేఏసీ నాయకులు హాజరవుతున్నట్టు వారు చెప్పారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్లో జరగబోయే మహాధర్నాకు ప్రతి ఒక్కరూ ఉద్యమ స్ఫూర్తి తో హాజరై ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వానించారు. జిల్లా లోని సీపీఎస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు వారికి సంఘీభావంగా, మద్దతుగా ఓపిఎస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ హాజరై మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా బాధ్యులు, నందవరం రఘుబాబు, టి. శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, ప్రవంతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠినమైన చర్యలు

- ఇసుక ట్రాక్టర్లు వదిలేసి పారిపోయిన ఇసుక మాఫియా

**మహమ్మదాబాద్ /గండీడ్, ఆగస్టు 20 (జనంసాక్షి):** కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై పోలీసులకు సమాచారం రాకతో బుధవారం ఉదయం 9 గంటల సమయంలో గువ్వనిగుట్ట తండకు సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న విషయం పోలీసులకు తెల్వగా పోలీసులు అక్కడికెళ్లి పరిశీలించగా.ఇసుక ట్రాక్టర్ లోడు చేసిన టాక్టర్లు వదిలేసి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయారు.ఇసుక ట్రాక్టర్ ను మహ్మదాబాద్ పిఎస్ కు తరలించారు.అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేస్ నమోదు చేసి దర్యాప్తు చేయనైనది అని ఎస్ఐ,శేఖర్ రెడ్డి తెలిపారు.

## వార్డుల్లో మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ పర్యటన



**జడ్చర్ల, ఆగస్టు 20 (జనం సాక్షి):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం మునిసిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా 3,13, 23 వార్డుల్లో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను, సీసీ రోడ్లను పరిశీలించారు. చైర్ పర్సన్ పుష్పలత మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మాణం త్వరలో చేపడతామని, వార్డుల్లో వర్షపు నీరు నిలువకుండా చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, నందకిషోర్ గౌడ్, ఉమాశంకర్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, శశికిరణ్, వార్డ్ ఆఫీసర్ డి. కృష్ణయ్య, వర్క్ ఇన్స్ పెక్టర్ బాసిత్, నాయకులు నర్సింలు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల యజమానుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

- వనపర్తి జిల్లా మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్



**వనపర్తి, బ్యూరో ఆగస్టు 20 జనంసాక్షి :** వనపర్తి జిల్లాలో మెడికల్ షాపుల యజమానుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మెడికల్ ల అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ తెలిపారు. బుధవారం వనపర్తి పట్టణంలోని మెడికల్ షాప్ అసోసియేషన్ కార్యాలయంలో లీగల్ అడ్వైజర్ బాలయ్య, చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ జైనీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ప్రకటించారు. నూతన అధ్యక్షునిగా సురేష్ కుమార్, సెక్రటరీగా మద్దిలేటి, ట్రెజరర్ గా మణికుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు మెడికల్ షాప్ యజమానులకు అందరికీ వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాం అని తెలిపారు.



## నిధుల దుర్వినియోగంపై చర్యలు చేపట్టండి

- జడ్చర్ల ప్రజాసంఘాల డిమాండ్

**జడ్చర్ల, ఆగస్టు 20 (జనంసాక్షి):** బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంలో, పీఎం శ్రీ స్కీం నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని బుధవారం విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ కు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ అధికారి పర్మిషన్ తో టెండర్ పిలిచి కొటేషన్ ప్రకారం ప్రహరీ నిర్మాణం చేపట్టాల్సి వాళ్ళ ఇష్టానుసారంగా ప్రహరీ నిర్మాణం చేపడుతున్నారని పై విషయాలపై విచారణ కమిటీ వేసి నిజ, నిజాలు తేల్చి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తెలుగు సత్తయ్య, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, బాగి కృష్ణయ్య, సుంకసారి రంగయ్య, హరిబాబు, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనుల జాతర

-జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 20 (జనం సాక్షి)** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనుల జాతర – 2025లో భాగంగా ఆగస్టు 22న జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో కొత్త పనులు



ప్రారంభమవనున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి,ఉపాధి భరోసా, గ్రామాల మౌలిక సదుపాయాల మెరుగుదల దిశగా పనుల జాతర ఒక కీలక కార్యక్రమం అని అన్నారు. ప్రతి గ్రామంలో పనులు సమయానికి, నాణ్యతతో పూర్తయ్యేలా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



## మృతి చెందిన మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన హరీష్ రావు

**నంగునూరు ఆగస్టు 20, (జనం సాక్షి )** నంగునూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం రోజు మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు బుధవారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసిరు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కూరు గ్రామాన్నిసందర్శించిన డీఎస్పీ

**మల్దకల్ ఆగస్టు 20 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామాన్ని బుధవారం గద్వాల డిఎస్పి మొగిలయ్య సందర్శించారు.గత రెండు రోజుల క్రితం గ్రామంలో జరిగిన మహేష్ పై హత్యాయత్నం కేసు వివరాలను మెడికల్ షాపు,హొటల్ దగ్గర వెళ్లి ఆయన విచారణ చేసి తెలుసుకున్నారు.మహేష్ కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఎస్సీ ఎస్టీ, హత్యాయత్నం కేసును నమోదు చేశారు.త్వరలోనే నిందితులను అరెస్ట్ చేయడం జరుగుతుంది.డీఎస్పీ వెంట స్థానిక ఎస్సై నందీకర్,ఏఎస్ఐ ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు.

## పెనిమిళ్ల నుండి హైదరాబాద్‌కి బస్సు నడపాలి

ఆర్టీసీ సిబ్బందికి వినతిపత్రం అందజేత



**ఉప్పునుంతల, జనం సాక్షి :** ఎనిమిళ్ళ గ్రామం నుండి హైదరాబాదుకు బస్సు సౌకర్యం కల్పించాలని భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో అచ్చంపేట ఆర్టీసీ డిపో అడిషనల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని యూత్ అధ్యక్షులు నరేష్ గౌడ్ అన్నారు. డిపో అధికారులు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## వీధిలైట్లు వేయించిన కర్రోళ్ల స్వప్న భాస్కర్



**రేవల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి)** గోపాల్ పేట్ మండల కేంద్రంలోని ఈదమ్మ గడ్డ, బంగారమ్మ గడ్డ కాలనీలలో మానవతావాది, సంఘసంస్కర్త, ప్రజా సేవకుడు అయినటువంటి కర్రోళ్ల స్వప్న భాస్కర్ తన సొంత ఖర్చులతో 45 వీధిలైట్లను ఏర్పాటు చేశారు. గతంలో ఈ కాలనీలలో విద్యుత్ లైట్లు వెలగడం లేదని కాలనీవాసులు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు చెబుతున్నారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్న ఎప్పుడూ దాతల కోసం ఎదురు చూస్తున్నాము తప్ప అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అకస్మాత్తుగా వ్యక్తి మృతి



**రేవల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి)** గోపాల్ పేట్ మండలంలోని ఏదుట్ల గ్రామానికి చెందిన గొట్టిముక్కుల లోకేష్ తండ్రి శంకరయ్య, 36 సంవత్సరాలు, వృత్తి జెసిబి డ్రైవర్, ఇతనికి ఇద్దరు కుమారులు కలరు. బుధవారం ఉదయం 8 గంటలకు ప్రాంతంలో కాళ్లు, చేతులు లాగుతున్నాయని భార్యకు చెప్పడంతో, గ్రామంలో గల ఆర్ఎంపి డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లింది. అక్కడ డాక్టర్ బిపి చెక్ చేస్తుండగా కింద పడిపోయాడు. మెరుగైన వైద్యం కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య గొట్టిముక్కల గంగ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.